సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 58 | వెల : 4 | సోమవారం 10 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# మోడీ సర్కారుపై పోరు..

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు

**బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం చిన్న చూపు : సీఎం రేవంత్**
**దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి**
**అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ**
**కులగణన సర్వే నిర్వహించిన తొలి రాష్ట్రం తెలంగాణ**



**హైదరాబాద్** :భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రఖ్యాత మలయాళీ దినపత్రిక మాతృభూమి వారు తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం మాకు సహకరించడం లేదని ఆగ్రహించారు. ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్రం సహకరించడం లేదు.. దక్షిణాది రాష్ట్రాల మీద ఎందుకు వివక్ష అంటూ నిలదీశారు రేవంత్ రెడ్డి. దక్షిణాది రాష్ట్రాలకు ప్రధాని మోడీ ప్రమాదకరం అన్నారు."ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నాం. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నాం. అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారు తోంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి.పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.

## బీజేపీ కొత్త అధ్యక్షుడు ఖరారు
# ఊహించని నిర్ణయం



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ స్థానిక సంస్థల సమరానికి సై అంటున్నారు. ప్రభుత్వం పైన వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోం ది. ఇటు బీజేపీ నాయకత్వం ఈ సారి తెలంగాణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. కొత్త పార్టీ చీఫ్ నియామకం పైన నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు దక్షిణాదిలో తెలంగాణ నుంచి తమ ఆపరేషన్ మొదలు పెట్టాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగా కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్దమైంది. ఢిల్లీ కసరత్తు తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడి నియామకం పైన త్వరలోనే ప్రకటన రానుంది. ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన పార్టీ నాయకత్వం వచ్చే వారం అధికారికంగా వెల్లడించనుంది. ఢిల్లీ ఎన్నిక లు, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకటనలో ఆలస్యం జరుగు తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇప్పుడు తెలంగాణ నుంచే దక్షిణాది రాష్ట్రాల ఆపరేషన్ మొదలు పెట్టేందుకు సిద్దమైంది. అందులో భాగంగా తెలంగాణలో సామాజిక సమీకరణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటోంది. సామాజిక సమీకరణాలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ బీసీ సీఎం నినాదం తీసుకొచ్చింది.

## 2026 మార్చి 31 నాటికి
# నక్సలిజం నుంచి విముక్తి



**న్యూఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎ దురెదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు ఆదివారంనాడు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీనిని చెబుతున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను భద్రతా బలగాల భారీ సక్సెస్‌గా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సామాజిక మాధ్యమంలో అభినందించారు."నక్సలైట్ల నుంచి దేశానికి విముక్తి కలిగించే దిశగా బిజాపూర్‌లో భద్రతా బలగాలు భారీ సక్సెస్ సాధించారు. ఈ ఆపరే షన్‌లో 31 మంది నక్సల్స్‌ను బలగాలు మట్టు బెట్టాయి. భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు" అని అమిత్‌షా పేర్కొన్నారు. నక్సలిజం అంతానికి చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు సాహస జవాన్లు ప్రాణాలు కోల్పోయారనీ, దేశం కోశం ప్రాణాలర్పించిన ఈ త్యాగధనులను దేశం మరువదని చెప్పారు. జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నక్సలిజం కారణంగా ఒక్క పౌరుడు కూడా ప్రాణాలు కోల్పోరాదని అన్నారు.బస్తర్ పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఆదివారం ఉదయం బిజాపూర్ అడవుల్లో ఎన్‌కౌంటర్ మొదలైంది.

31 మంది నక్సల్స్‌ను మట్టుబెట్టినట్టు బస్తర్ ఐజీ పి.సుందరరాజ్ తెలిపారు. ఒక జిల్లా రిజర్వ్ గార్డు, టాస్క్ ఫోర్స్‌కు చెందిన మరో జవాను మృతి చెందారని, మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు.

### రాష్ట్రంలోకి డేంజర్ వైరస్..
### తొలి మరణం నమోదు



**హైదరాబాద్** : అన్నంత పనీ అయింది. రాష్ట్రంలోకి డేంజర్ వైరస్ గా పిలిచే గిలియన్ బార్ సింగ్రోమ్ వైరస్ ప్రవేశించింది. ఈ వైరస్ బారిన పడి ఓ మహిళ మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. సిద్దిపేట సమీపంలోని సీతారాంపల్లికి చెందిన ఓ వివాహిత నెల రోజుల క్రితం నరాల నొప్పులతో ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని నిమ్స్ తో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో తిప్పారు. రూ. లక్షలు ఖర్చు చేశారు. అయినా ఫలితం దక్కలేదు.

## నేడు త్రివేణిసంగమంలో
# రాష్ట్రపతి పవిత్ర స్నానం..



**న్యూఢిల్లీ:**ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముసోమవారంనాడు పాల్గొంటున్నారు. గంగా-యమునా-సర్వ సతీ పవిత్ర నదులు కలిసే త్రివేణి సంగ మంలో పవిత్రస్నానం చేస్తారు. రాష్ట్రపతి కార్యా లయం ఆదివారంనాడు ఒక అధి కారిక ప్రకటనలో ఈ విషయం తెలియ జేసింది. జనవరి 13వ తేదీ పుష్య పౌర్ణమి సందర్భంగా ప్రారంభమైన మహాకుంభ్ మేళా ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకూ కొనసాగుతుంది. 8 గంటల పర్యటన : మహాకుంభ్ మేళాలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సుమారు 8 గంటల సేపు జరుగుతుంది. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. తొలుత సంగమ స్నానం, అనంతరం అక్షయ్‌వత్, బడే హనుమాన్ ఆలయాల్లో పూజ, దర్శనంలో పాల్గొంటారు. రాష్ట్రపతి పర్యటనలో ఆమె వెంట ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారు. రాష్ట్రపతి తమ పర్యటనలో భాగంగా డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను సందర్శిస్తారు. రాష్ట్రపతి మహాకుంభ్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి రాష్ట్రపతి తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు. మహాకుంభ్ మేళా ఆదివారంతో 26 రోజులు పూర్తి చేసుకోగా, ఇంతవరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు సందర్శించారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త..
## వాళ్లందరి ఖాతాల్లోకి డబ్బులు..!




**హైదరాబాద్** : తెలంగాణలో రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని విధాలుగా అండగా నిలబడుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇప్పుడు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. జనవరి 26వ తేదీ నుంచే ఈ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ముందుగా 563 గ్రామాల్లోని రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయగా.. రెండో విడతగా ఎకరం సాగు భూమి ఉన్న రైతులకు పెట్టుబడి కోసం ఫిబ్రవరి 5వ తేదీన నిధులు విడుద చేసిన ప్రభుత్వం.. అన్నదాతల అకౌంట్లో డబ్బు జమ చేసింది. అయితే.. ఈ క్రమంలోనే మరో శుభవార్త వినిపించింది ప్రభుత్వం.ఇప్పటివరకు కేవలం ఎకరం ఉన్న రైతులకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయగా.. ఇక రేపటి నుంచి రెండు ఎకరాలున్న అన్నదాతల అకౌంట్లలోకి రైతు భరోసా డబ్బులు జయ చేయనున్నట్టు తెలిపింది. గతంలో మాదిరిగానే.. ముందు ఎకరా ఉన్న రైతులకు ఆ తర్వాత రెండు, మూడు ఎకరాలు ఇలా విడతల వారిగా రైతు భరోసా సాయం అందించనుంది ప్రభుత్వం. ఈ మేరకు.. రేపటి నుంచి రెండు ఎకరాలున్న రైతులకు ఎకరాకు రూ.6 వేల సాయాన్ని అందించనున్నట్టు తెలుస్తోంది.

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో
## త్వరలో బీసీ సభ



**హైదరాబాద్, ఫిబ్రవరి 09:** బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ నిర్వహిస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. ఈ బీసీ సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే ఈ సభను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీలోని బీసీ నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు.

## దండకారణ్యంలో ఎన్‌కౌంటర్..
# మావోయిస్టులకు భారీ దెబ్బ



**రాయ్‌పూర్, ఫిబ్రవరి 09:** చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు భద్రత సిబ్బంది సైతం మరణించారు. ఆదివారం.. బీజాపూర్ జిల్లాల్లోని ఇంద్రావతి జాతీయ పార్క్ సమీపంలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు.దీంతో భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో దాదాపు ఐదు గంటల పాటు ఇరు వైపులా హోరాహోరీ కాల్పులు జరిగాయి. అనంతరం ఘటన స్థలంలో 31 మావోయిస్టుల మృత దేహాలను భద్రత సిబ్బంది గుర్తించారు. అలాగే సంఘటన స్థలంలో ఆయుధాలతోపాటు భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో వివిధ ప్రాంతాల్లో.. పలు సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 81 మంది మావోయిస్టులు మరణించారు.మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇద్దరు భద్రతా సిబ్బంది.. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్‌తోపాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన వారని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు. వీరిని ఆసుపత్రికి తరలించామన్నారు. అయితే వారికి ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారన్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించామని ఐజీ సుందర్ రాజ్ చెప్పారు.ఇంకోవైపు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతోన్నాయన్నారు.

# ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్..?



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 09:** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఏకపక్షంగా ఓటరు పట్టం కట్టాడు. దీంతో దేశ రాజధానిలో దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు ఆ పార్టీ అగ్రనేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా.. ఈ కార్యక్రమానికి దేశంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సైతం ఆహ్వానించాలని భావిస్తున్నారు.ఇదే అంశంపై ఇప్పటికే శనివారం సాయంత్రం ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమైన సంగతి తెలిసిందే. ఇక న్యూఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవా.. అసెంబ్లీకి ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో ఆదివారం సాయంత్రం సమావేశం . ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై వారితో ఆయన చర్చించనున్నారు.మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు సాయంత్రం సమావేశం కానున్నారు. ఇంకోవైపు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రధాని మోదీ యూఎస్ పర్యటన అనంతరం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మను ఎంపిక చేసే అవకాశముందని ఓ చర్చ అయితే జరుగుతోంది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మ.. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై గెలుపొందారు. అదీకాక.. 2014,2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నుంచి పర్వేష్ వర్మ ఎంపీగా గెలుపొందారు. కానీ గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు బీజేపీ అగ్రనాయకత్వం టికెట్ కేటాయించలేదన్న సంగతి అందరికి తెలిసిందే.పార్టీ విజయం సాధించిన అనంతరం పర్వేష్ వర్మ విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాల బలమైన నాయకత్వంలో.. ఢిల్లీలో నిజమైన మార్పు తీసుకురావడానికి తాము అవిశ్రాంతంగా కృషి చేస్తామని ప్రకటించారు.

## కులగణన అంతా తప్పుల తడక
# రీసర్వేకు కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్ :** కులగణన పూర్తిగా తప్పుల తడకగా, అశాస్త్రీయంగా ఉందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కులగణనలో ఐదున్నర శాతం జనాభాను తగ్గించారన్న కేటీఆర్ దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చిత్రీకరించారని కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. దీనిపై బీసీలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కులగణన చిత్తు కాగితంలో సమానమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగులబెట్టారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్లో బీసీ రిజర్వేషన్ కోసం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.కులగణనపై రీసర్వే చెసి లెక్కలు తేల్చాలి : కులగణనపై వెంటనే రీసర్వే చేసి లెక్కలు తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రీసర్వే విషయంలో తాము కూడా చొరవ తీసుకుంటామని తెలిపారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొలేదని ఆరోపిస్తున్నారన్న ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే పాల్గొనాలని తొలుత చెప్పారన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అరుణోదయ యూత్ క్లబ్ గోవిందరావుపేట వారి ఆధ్వర్యంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క

- క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు...
- అంతరించిపోతున్న క్రీడలను మరొకసారి నేటి యువతకు పరిచయం చేసిన ఘనత అరుణోదయ యూత్ క్లబ్ వారిదే...
- ప్రతి మనిషి శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు అవసరం..
- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంపొందిస్తాయి...
- నేటి యువత చరవాణి మత్తులో మునిగితేలుతున్నారు కానీ క్రీడల్లో పాల్గొనడం లేదు..
- నేటి యువతకు ప్రోత్సాహకరంగా 45 యేండ్ల పైబడిన వారు బాల్ బ్యాడ్మింటన్ కార్యక్రమంలో పాల్గొనడం హర్షణీయం...
- గోవిందరావుపేట గ్రామం నుండే ఇలాంటి కొత్త ఆవిష్కరణలు ప్రారంభం అవుతాయి...
- గోవిందరావుపేట గ్రామం నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరినవారు ఉన్నారు..
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న కూడా వారి గ్రామాన్ని మర్చిపోకుండా ఏదో ఒకటి వినూత్నంగా చేస్తూ ఉండే సంస్కృతి ఈ గ్రామంలో ఉంది...
- 45 యేండ్ల పైబడినవారు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొనడం అభినందనీయం...






**గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని దుంపెళ్ళిగూడెం రహదారి పక్కన మెరిట్ స్కూల్ గ్రౌండ్ నందు అరుణోదయ యూత్ క్లబ్ క్రీడా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రసాదరావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బహుమతి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవ దనసరి సీతక్క గారు విచ్చేసి బాల్ బ్యాడ్మింటన్ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భముగా సీతక్క గారు మాట్లాడుతూ అంతరించిపోతున్న బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్తపల్లి ప్రసాద్ రావు గారికి అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే నేటి యువత క్రీడలను మరిచి చరవాణిలో మునిగి తేలుతున్నారు అని, అందులోను బాల్ బ్యాడ్మింటన్ అంతరించిపోతున్న క్రీడ అని, నేటి తరం యువతకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి కూడా తెలియదని కానీ, అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో 45 యేండ్ల పైబడిన వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో టోర్నమెంట్ పెట్టడం, టోర్నమెంట్ విజయవంతం చేయడం అసాధారణం అని, అయినను ఎంతగానో శ్రమించి నేడు టోర్నమెంట్ విజయవంతం చేయడం ఆనందంగా ఉందని, నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన 45 యేండ్ల పైబడిన క్రీడలు ఆడినవారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు. అలాగే నేటి యువత కూడా క్రీడల్లో పాల్గొని, క్రీడా రంగంలో రాణించాలని, యువతకు నేను ఎప్పుడు అండగా ఉంటానని, యువత క్రీడలకు తగిన ప్రోత్సాహకరం కూడా అందిస్తా అని అన్నారు. క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా చాలా ధృడంగా ఉంటారని అన్నారు. అలాగే గోవిందరావుపేట గ్రామం నుండి చాలా మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని, వారందరూ కూడా పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, గోవిందరావుపేట గ్రామం మొదటి నుండి కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారని, క్రీడల్లో కూడా అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న వారు ఉన్నారని అన్నారు. నేను కూడా నాకు తెలిసిన స్వచ్ఛంధ సంస్థల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని, మీరు కూడా సేవలందించడానికి ముందుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గోవిందరావుపేట మండల అరుణోదయ యూత్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి : వరికుప్పల సుధాకర్



**ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గము అభివృద్ధి ప్రదాత గౌ . శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు , యాచారం మండలము కొత్తపల్లి గ్రామము లో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము కి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడము జరిగింది. ఈయొక్క కార్యక్రమం లో స్థానిక గ్రామా నాయకులూ మండల నాయకులూ భక్తులు పాల్గొనడం జరిగింది . ఈయొక్క కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రాచర్ల.వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి. రామకృష్ణ యాదవ్ , మాజీ ఎంపీటీసీ లు గడల. మాధవి మల్లేష్ , కాశమల్ల.యాదయ్య , మస్కు ఈశ్వర్ , బి. ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి. శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహ్మ , పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల రాజశేఖర్ రావు , అధికారప్రతినిధి వరికుప్పల.సుధాకర్ , ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల. సంపత్ , కార్యదర్శులు బుచ్చి రెడ్డి , ఉప్పల భాస్కర్ , మహిళా నాయకురాలు అమృతా సాగర్ , డైరెక్టర్ మల్లికా , యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు గౌరారం.వెంకట్ రెడ్డి , కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాశం.జయ ప్రకాష్ , శ్రీకాంత్ గౌడ్ , నాయకులూ నారణ్ రెడ్డి , నర్రె శ్రీశైలం , కర్రే జంగయ్య , ముచ్చర్ల యాదగిరి , తదితర నాయకులూ పాల్గొన్నారు

# మహా కుంభమేళకు వెళ్లి భక్తుల కష్టాలు




**ప్రయగ రాజ్ :** 44 లో మహా కుంభమేల జరిగే ప్రయాగరాజ్ వెళ్ళడానికైనా, రావడానికైనా మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ నుండి ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ వరకు రోడ్డు మార్గం మొత్తం (దాదాపు 350 కిలోమీటర్లు ) ట్రాఫిక్ తో నిలిచిపోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గుజరాత్, ఛాతిశఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ప్రయాగరాజ్ రావడానికి 44 ఉపయోగిస్తున్నందుకు భారీ స్థాయిలో ట్రాఫిక్ నిలిచిపోవడం జరిగింది. ట్రాఫిక్ గురించి అవగాహన కల్పించడానికి ఎక్కడ పోలీసులు లేకపోవడం దౌర్భాగ్యం. రోజులు తరబడి ట్రాఫిక్ లో ఉండడం వల్ల ప్రయాగ్రాజ్ వచ్చే భక్తులు తినడానికి నీళ్లకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 9 గంటలు ప్రయాణం చేసిన 20 కిలోమీటర్లు ప్రయాణం జరగడం లేదు. ఇప్పటికైనా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి రోడ్డు ప్రయాణంలో సహకరించాలని ప్రయాగ్రాజ్ వెళ్లి భక్తులు కోరుకుంటున్నారు. కుంభమేళా గురించి చేసిన ప్రచారం లో కొంతైనా ప్రయాణికుల సౌకర్యాలకు ప్రభుత్వాలు సహకరించాలని భక్తులు మండిపడుతున్నారు.

# మురుగునీరు పరుగులు ఎక్కడికి ?





**ఇబ్రహీంపట్నం :** యాచారం మండలం లోని మల్కిజ్ గూడ గ్రామం 9వ వార్డు లో మురుగునీరు పరుగులు పెడుతూనే ఉన్నాయి గ్రామంలో సర్పంచులు పదవీకాలంలోని ఏడాది పూర్తయిన నేటికీ ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాలన కొనసాగిస్తూ ఉంది కానీ గ్రామాలలో పారిశుద్ధ్యం పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతుంది. గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన శాశ్వత పరిష్కార మార్గం చూపడంలో కూడా విఫలమయ్యారని చెప్పుకోవాలి. గ్రామంలో ఒకవైపు మురికి నీరు మొత్తం రోడ్ల పైకి రావడంతో దీంతో మురికి నీరు స్తంభించిపోయి కంపు వాసనతో పాటు దోమలు కూడా విపరీతంగా పెరుగుతూ ఉన్నాయి. ఈ ప్రాంత డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం చూపించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# వైభవంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరాలయంలో మహా కుంభాభిషేకం



**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లా కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో మహాఘట్టం మహాకుంభాభిషేకం ఆదివారం వైభవంగా జరిగింది. తుని తపోవన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా ఈ మహాకుంభాభిషేకం పూజలు ఘనంగా జరిగాయి. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలు, రాజగోపురం కలశాల సంప్రోక్షణ పూజలు, మహా కుంభాభిషేక పూజలు నిర్వహించారు.

# కే యూ సి పోలీస్ స్టేషన్లో సిబ్బంది శ్రమదానం




**కేయుసి :** పరిసరాల పరిశుభ్రత ద్వారా పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదారులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం కేయుసి పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ రవికుమార్ సిబ్బందితో కలసి స్టేషన్ చెత్తను తొలగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పెద్ద మొత్తంలో మొక్కలను పెంపకం చేపట్టడం కోసం. స్టేషన్ సిబ్బందితో కలసి ప్రణాళికను రూపొందించుకొని త్వరలో మొక్కల ఏర్పాటుకు కెయూసి పోలీసులు సిద్ధమైనారు.

# తెలంగాణ రాష్ట్రంలో మోగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా...!



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 15వ తేదీ లోగా వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల సంబంధించి ఏర్పాటైన డెడికేటెడ్. కమిషన్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిం చనున్నట్టు తెలిసింది.ఈ నివేదికపై చర్చించాక స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్ల కోటాను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయనుంది.అనంతరం రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికల తేదీలపైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కు ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలియజేయనుంది.

# త్యాగరాయ గాన సభలో నంది పురస్కారం

## - తల్లి దండ్రులకు అంకిత మిచ్చిన కవి కొంపెల్లి రామయ్య




**న్యూస్ 9 ప్రతినిధి, వరంగల్ జిల్లా,** కేంద్రంలోని త్యాగరాయ గాన సభ లో అంతర్జాతీయ ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ డా. యు.వి.రత్నం సి ఈ ఓ, ప్రోగ్రామ్ డైరెక్టర్ డా. ధనాసి ఉషారాణి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నంది అవార్డు,అబ్దుల్ కలాంలైఫ్ టైం అచ్చివ్మెంట్ అవార్డుకు సెలెక్ట్ కాబడ్డ అందరికీ అవార్డు ఇవ్వడం ఈ సందర్భంగా కవి రచయిత విశ్లేషకుడు ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య కు సాహిత్యంలో కృషి చేసినందుకు గాను నిర్వాహకులు నంది అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కవి రామయ్య మాట్లాడుతూ... ఎంతో అంగరంగా వైభోగంగా, సంగీత విభవరి నిర్వహిస్తూ ఈ అవార్డులు పెద్దలచే ఇప్పించడం జరిగిందని, తన వంతుగా సామజిక రుగ్మత ల పై సాహిత్య సేద్యం చేస్తున్నానని, మా కుటుంబంలో మొదటి తరం విద్యా వంతుణ్ణి అయిన నేను ఉపాధ్యాయుడిగా నా వంతు పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నానని, ఆ దిశగా పిల్లలచే బాల సాహిత్యం మా హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య, తోటి ఉపాధ్యాయుల సహకారంతో రాయిస్తున్నానని, నన్ను ఈ ప్రపంచానికి పరిచయం చేసిన మా అమ్మ నాన్నలకు ఈ ప్రతిష్టాత్మక నంది అవార్డు అంకితమని, నేను సాహితీ రంగంలో ఎదగడానికి కారణమైన సిద్దోజు రామబ్రహ్మం, వికాసవేదిక సంస్థకు, తోటి ఉపాధ్యాయులకు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు పేరు పేరున ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ ఎం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వికాస వేదిక సంస్థ ప్రముఖులు, మిత్రులు హృదయపూర్వకంగా అభినందనలు తెలియ చేసారు.

# దామరచర్ల మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కంభంపాటి శంకర్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర నాయక్ డిమాండ్**



**దామరచర్ల 09 ఫిబ్రవరి,( న్యూస్ 9 )** నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాసభను మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రనాయక్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ మహాసభలో పాల్గొన్న డివిజన్ నాయకులకు మహాసభ ప్రతినిధులకు విప్లవ అభివందనాలు తెలియజేస్తూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయీకరణకు కంకణం కట్టుకొని జాతీయ నూతన విద్యా విధానం ముసుగులో శాస్త్రీయ విద్యా విధానాన్ని పక్కనబెట్టి అశాస్త్రీయ విద్యా విధానంతో పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడం కొరకు కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్ర పన్నుతుందన్నారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న విద్యార్థి లోకానికి సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు.బకాయిలో ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయకుండా ప్రభుత్వం పేద విద్యార్థులు ఉన్నత చదువులకు పోకుండా అనేక ఆటంకాలు సృష్టిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూని యర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.దామరచర్ల మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. నల్లగొండ జిల్లాలోని దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం త్వరగా పూర్తి చేయాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు మెనూ పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం 11 మంది విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని నియమించడం జరిగిందని ఆ కమిటీకి అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీకాంత్,వీరన్న మహాసభ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా,నాయకులు న్యూమాన్, అఖిల్,బన్నీ,కిరణ్,సంపత్,కుమార్, మణి తోపాటుగా పలువురు విద్యార్థులు ఈ మహాసభలో ప్రతినిధులుగా పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్ గారిని కలిసిన దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్



**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లా పూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిని దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి..పుష్పగుచ్ఛం అందజే శారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు వెంకటేశ్వర్ నాయక్‌కి శుభాకాంక్షలు తెలిపారు..

# చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడి పై దాడి! అసలేం జరిగింది?



**హైదరాబాద్ :**చిలుకూరు బాలాజీ ఆలయం ప్రదానార్చకులు రంగరాజన్ పై దాడి జరిగిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. తన కుమారుడు పైన దుండగులు దాడి చేసినట్లు సౌందర్య రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా... గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ సమీపంలోని అర్చకుల ఇంట్లోకి చొరబడి రం గరాజన్ పై దాడి చేసినట్లు తెలిపారు.అవును... చిలుకూరు బాలాజీ ఆలయ సమీపంలో రంగరాజన్ నివాసానికి కొంతమంది వ్యక్తులు వచ్చినట్లు సౌందర్య రాజన్ వివరించారు. ఈ సందర్భంగా రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అయితే.. ఆ సమయంలో దురుసుగా వ్యవహరించారని.. వారి మాట కాదన్నందుకు ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు.ఈ సందర్భంగా.. ఈ దాడికి పాల్పడినవారితో పాటుగా పరోక్షంగా దీనికి కారణమైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. ఈ నేపథ్యంలో.. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేస్తున్నారని తెలుస్తోంది. అసలు.. ఈ ఘటనకు కారణం ఏమిటనే విషయంపై పోలీసులు ఫోకస్ పెట్టినట్లు తెలు స్తోంది.వాస్తవానికి రెండు రోజుల క్రితం ఈ సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. అయితే.. ప్రస్తుతం రంగరాజన్ బాగానే ఉన్నారని.. ఆలయ విధులు నిర్వర్తిస్తున్నారని చెబుతు న్నారు.మరోపక్క చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు రంగరాజన్ పై దాడి ఘటనను హిందూ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఎందరికో ధర్మ మార్గం చూపించి, హిందు ధర్మ పరి రక్ష ణకు కృషి చేస్తోన్న రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీరియస్ మేటర్.. వైసీపీ ఆఫీసుకు పోలీసుల నోటీసులు!



**అమరావతి :**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఇంటి దగ్గరలో ఇటీవల అగ్నిప్ర మాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో... ఒక్కసారిగా ఈ విషయం వైరల్ గా మారింది. దీంతో... జగన్ భద్రతపై వైసీపీ నా యకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వైసీపీ ఎక్స్ వేదికగా తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోలు పోస్ట్ చేసిం ది.మరోపక్క... "ఉదయం లిక్కర్ స్కాంలో సిట్ పడింది.. రాత్రికి తాడేపల్లి ప్యాలెస్ బయట తగలబడింది.. ప్యాలెస్ బయట తగలబడిన కాగితాలు, డైరీలు ఏమిటి? సిట్ తన ఇంటి దాకా వస్తుందని, ముందే లిక్కర్ స్కాంకి సంబంధించి తాను రాసుకున్న లెక్కలు, డాక్యుమెంట్లు తగల బెట్టారా?" అని టీడీపీ ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో.. ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. వైసీపీ కార్యాలయానికి పోలీసులు నోటీసులు పంపించారు. ఈ సందర్భంగా.. సీసీ ఫుటేజ్ ఇవ్వాలని ఆదేశించారు. జగన్ ఇంటివద్ద మంటల ఘటనపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు మొదలుపెట్టగా.. ఈ విషయంలో సీసీటీవీ ఫుటేజ్ కీలకమని భావిస్తున్నట్లు తెలుస్తోంది.కాగా.. వైసీపీ ఆఫీసుకి ఎదురుగా ఉన్న గార్డెన్ లో మంటలు ఎలా అంటుకున్నాయన్న విషయం ఓ మిస్టరీగా మారిన సంగతి తెలిసిందే. ఇది ఎవరైనా కావాలని చేసిన చర్యా.. లేక, ఆకతాయిల పనా.. అదీగాకపోతే టీడీపీ ఆరోపిస్తున్న విషయమా.. వైసీపీ ఆందోళన చెందుతున్న కారణమా.. ఉంది.

# ఛత్తీస్ గఢ్ లో రెండో భారీ ఎన్ కౌంటర్ 31 మంది మావోలు మృతి!

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 2026 నాటికి మావోయిస్టులను తుడిచిపెడతామని కేంద్ర హోంమంత్రి జనవరి 6న ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి అవిరామంగా ఆపరేషన్స్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ భారీ ఎన్ కౌంటర్ జరగగా.. అందులో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది.అవును... ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు,



మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.దీంతో.. ఛత్తీస్ గఢ్ చరిత్రలోని రెండో భారీ ఎన్ కౌంటర్ గా దీన్ని పేర్కొంటున్నారు. పశ్చిమ బస్తర్ ప్రాంతంలో శు క్రవారం మావోయిస్టుల కదలికలకు సంబంధించి భద్రత బలగాలకు కీలక సమాచారం అందినట్లు చెబుతున్నారు. దీంతో.. ఇంద్రావతీ నేషనల్ పార్క్ ప్రాంతంలో ఆదివారం తెల్వారుజామున భద్రతా బలగాలు యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ ఘటనపై తాజాగా బస్తర్ ఐజీ సుందర్ రాజు స్పందించారు. ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధృవీకరించారు. మరోపక్క ఈ ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఈ ప్రదేశంలో కాల్పులు కంటిన్యూ అవుతున్నట్లు సమాచారం.కాగా.. ఈ నెల 20న ఛత్తీస్ గఢ్ – ఒడిశా సరిహద్దుల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. నౌపాడ, గరియాబంద్ జిల్లాల్లో భద్రతా బలగాలకు – నక్సలైట్లకు జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు చనిపోయారని పోలీసులు వెల్లడించారు.

# మీర్ పేట్ మాధవి హత్య కేసు... తెరపైకి మరో సంచలనం!



**హైదరాబాద్ :**మీర్ పేట్ లో మాధవి అనే మహిళను ఆమె భర్త ఎంత దారుణాతి దారుణంగా హత్య చేశాడనే సంగతి తెలిసిందే. ఆమెను ఇంట్లో చంపి, మాం సాన్ని ఉడికించి ముద్దగా చేసి, ఎముకలను పొడిగా చేసి చెరువులో పాడే సిన పరిస్థితి. దీంతో.. ఈ విషయం ఒక్క సారిగా తీవ్ర సంచలనంగా మారింది. ఈ సమయంలో ఈ కేసులో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది.అవును... మీర్ పేట్ మాధవి హత్య కేసులో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. ఇందులో భాగంగా... మాధవిని హత్యచేసింది గురుమూర్తి ఒక్కడే కాదనే సందేహాలు పోలీసులు వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది. ఈ మేరకు గురుమూర్తితో పాటు మరో ముగ్గురు కలిసి మాధవిని హత్యచేసి ఉంటారనే అనుమానాలున్నాయని అంటున్నారు.పైగా.. ఆ మిగతా ముగ్గురిలో ఒక మహిళ కూడా ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. మాధవి హత్య విషయంలో గురుమూర్తికి సహకరించిన వారి వివరాలను సేకరించే పనిలో పోలీసులు ఉన్నారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో అవసరమైతే.. గురుమూర్తికి పాలీగ్రాఫ్ పరీక్షలు కూడా నిర్వహించే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే రిమాండ్ చేసి జైలుకు తరలించిన పోలీసులు.. శనివారం కస్టడీలోకి తీసుకున్నారు. ఈ మేరకు సరూర్ నగర్ లోని సీసీఎస్ లేదా అబ్దుల్లాపూర్ మెట్ స్టేషన్ కు విచారణ నిమిత్తం తరలించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 12 వరకూ గురుమూర్తిని విచార్ణ చేయనున్నట్లు చెబుతున్నారు.

# 'బీజేపీ పంజా'బ్..? అక్కడ ఏం చేస్తుంది?



**ఢిల్లీ :**పదేళ్లుగా పోరాడి.. పాలక ప్రభుత్వాన్ని అనేక చిక్కులు పెట్టి.. చివరకు ప్రత్యర్థి పార్టీ నాయకుడిని జైల్లో పెట్టి.. ఎలాగోలా ఢిల్లీని చేజిక్కించుకుంది బీజేపీ.. మరిప్పుడు ఏం చేస్తుంది..? తన తదుపరి టార్గెట్ ఏమిటి..? ఢిల్లీ గెలుపు ఊపులో ఆప్ ను మరింత చికాకు పెడుతుందా..? ఇందులో భాగంగా పంజాబ్ పై కన్నేసిందా..? ఈ ప్రశ్నలకు ఔననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.తదుపరి టార్గెట్ అదే.. ఢిల్లీకి కూతవేటు దూరంలో ఉంటుంది పంజాబ్. దేశ రాజధానిలో పంజాబీల ప్రభావం అధికం. ఢిల్లీలో అధికారం దక్కించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ.. పంజాబ్ కూ విస్తరించింది. కానీ, బీజేపీకి మాత్రం ఆ అవకాశం లేకపోయింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య తర్వాత సిక్కుల ఊచకోత ఆరోపణలున్న కాంగ్రెస్ ను, నిన్న గాక మొన్న పుట్టిన ఆప్ ను పంజాబీలు ఆదరించారు. కానీ, బీజేపీని మాత్రం దగ్గరకు రానీయలేదు.సరిగ్గా మూడేళ్ల కిందట 2022 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో 117 స్థానాలకు గాను ఆప్ 92 సీట్లు నెగ్గింది. బీజేపీకి రెండే సీట్లు దక్కాయి. మాజీ సీఎం అమరీందర్ సింగ్ వంటివారిని పార్టీలో చేర్చుకున్నా కాషాయ దళానికి కషాయమే దక్కింది. అయితే, ఇప్పుడు కథ వేరు. గత ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ తన తదుపరి టార్గెట్ గా పంజాబ్ ను ఎంచుకునే అవకాశం లేకపోలేదు.పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్. విదేశాల్లో ఖలిస్థానీ ఆందోళనలు తరచూ జరుగుతున్నాయి. ఆప్ నకు ఖలిస్థానీల మద్దతు ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వీటన్నిటి నేపథ్యంలో పంజాబ్ లో తమ పార్టీ అధికారంలో ఉంటేనే భద్రం అనే భావనను బీజేపీ ప్రచారంలోకి తెచ్చే చాన్సుంది.ఆప్ ను చీల్చి.. పంజాబ్ లో తిరుగులేని మెజారిటీలో ఉన్నందున ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టడం బీజేపీకి కష్టమే. అయితే, ఆ పార్టీలో అసమ్మతులను పోగేసి.. వారిని బయటకు లాగి సర్కారును కూల్చేందుకు ప్రయత్నించవచ్చనేది రాజకీయ విశ్లేషకుల మాట.పంజాబ్ లో 2027 లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అంటే మరొక్క రెండేళ్లే.

# 'ఢిల్లీ'ని గెలవగానే సంబరం కాదు.. పాలన బీజేపీకి పెను సవాలే



**ఢిల్లీ :**27 ఏళ్ల తర్వాత దేశ రాజధాని ఢిల్లీని గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు పట్టరాని ఆనందంతో ఉంది. బహుశా పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర, ఢిల్లీ పొరుగునే ఉండే హరియాణాల కంటే ఈ గెలుపు వారికి బాగా కిక్ ఇచ్చిందేమో..?
దేశాన్ని ఏలుతున్నప్పటికీ.. ఒక పెద్ద కార్పొరేషన్ సైజ్ ఉండే ఢిల్లీని పదేళ్లుగా గెలుచులేకపోవడం కాషాయ పార్టీకి ఇన్నాళ్లూ తలవంపులుగా ఉంది. ఇప్పుడది నెరవేరింది. అయితే, 'ఢిల్లీ'ని గెలవగానే సంబరం కాదు.. పాలనలో బీజేపీకి సవాళ్లు తప్పవనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.1998.. ఢిల్లీలో బీజేపీ అధికారాన్ని కోల్పోయిన సంవత్సరం. రాష్ట్ర హోదా పునరుద్ధరణ తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే గెలిచిన బీజేపీ పాలనలో మాత్ర తీవ్రంగా విఫలమైంది. ఢిల్లో బీజేపీకి పునాదులు వేసిన సీనియర్ నేత మదన్ లాల్ ఖురానా అవినీతి ఆరోపణల్లో చిక్కుకోవడంతో తప్పించాల్సి వచ్చింది. దీంతో ఆయన రెబల్ నాయకుడిగా మారారు.
ఉల్లి గడ్డల ఘాటుతో..ఖురానా స్థానంలో సాహెబ్ సింగ్ వర్మను సీఎం చేసినా.. ఈయన కూడా ఫెయిల్ అయ్యారు. 1998లో ఉల్లి గడ్డల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ప్రభావం దేశవ్యాప్తంగా ఉన్నా.. ఢిల్లీలో మరీ తీవ్రంగా కనిపించింది. ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తం కావడంతో సాహెబ్ సింగ్ ను తప్పించారు. అప్పటికే బీజేపీ ప్రతిష్ఠ పడిపోయింది. కరిష్మా ఉన్న సుష్మా సర్వాజ్ ను సీఎం చేసినా పార్టీ 1998 ఎన్నికల్లో ఓడిపోయింది. దీంతో మళ్లీ గెలిచేందుకు 27 ఏళ్లు ఆగాల్సి వచ్చింది.ఆప్ తో పోల్చి చూస్తూ..ఢిల్లీలో బీజేపీ కొత్త ప్రభుత్వానికి సవాళ్లు తప్పవు. ఎందుకంటే ప్రధాన ప్రతిపక్షంగా ఓవైపు ఆప్ పక్కలో బల్లెం. మరోవైపు ఏం జరిగినా నిలదీసే విద్యావంతులు, చైతన్యవంతులైన ప్రజలు. డబుల్ ఇంజిన్ సర్కారు ఏమాత్రం గాడితప్పినా వీరు సహించరు.
ఇప్పుడు నయా ఢిల్లీని నిర్మిస్తాం అంటూ సాక్షాత్తు ప్రధాని మోదీనే చెబుతున్నారు. కానీ, అసలు ఇన్నాళ్లూ కేంద్ర ప్రభుత్వ పాలనా కేంద్రమైన ఢిల్లీని ఎందుకు డెవలప్ చేయలేదు? అనేది ప్రాథమిక ప్రశ్న. దీనికి సమాధానం ఐదేళ్ల తర్వాత తెలుస్తుంది.

# 'అతిశీ సిగ్గు సిగ్గు'.. సీఎం డ్యాన్స్ పై మలీవాల్ మరో బాంబు



**ఢిల్లీ:**ఇద్దరూ మహిళా నేతలే.. ఇద్దరికీ పార్టీ సమ ప్రాధాన్యం ఇచ్చింది.. కానీ, కాలం ఒకరిని సీఎంను చేస్తే, మరొకరిని వెలి వేసేలా చేసింది.. ఇప్పుడు ఎంపీ ఆనందంగా ఉంటే, సీఎం మాత్రం మాజీ అయ్యారు. పదవి దక్కినా.. ఆత్మగౌరవం దెబ్బతినడంతో ఎంపీ రెబల్ గా మారారు. సీఎం అయినా పార్టీ ఓడిపోవడంతో మరొకరు మాజీగా మిగిలారు. ఇదంతా ఆప్ నాయకురాళ్లు ఢిల్లీ మాజీ సీఎం అతిశీ, ఎంపీ స్వాతి మలివాల్ గురించి.శనివారం ఫలితాల వెల్లడి సందర్భంగా.. ఆప్ ఓటమిని ఎద్దేవా చేస్తూ కౌరవ సభలో ద్రౌపది ఫొటోను షేర్ చేశారు ఆ పార్టీ మహిళా ఎంపీ స్వాతి మలీవాల్. ఇప్పుడు మాజీ అవుతున్న సీఎం అతిశీని టార్గెట్ చేశారు. మాజీ సీఎం కేజ్రీ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్ తనపై దాడి చేసినా ఆప్ నాయకత్వం పట్టించుకోలేదనేది మలివాల్ ఆగ్రహం. అందుకే పార్టీని కౌరవ సభతో పోల్చారు.శనివారం వెలువడిన ఫలితాల్లో అతిశీ కాల్ కాజీ స్థానం నుంచి నెగ్గారు. అయితే, పార్టీ అధినేత కేజ్రీవాల్ తో పాటు కీలక నాయకులు అందరూ ఓటమిపా లయ్యారు. పార్టీనే అధికారం కోల్పోయింది. కానీ, సీఎం అతిశీ మాత్రం కాల్ కాజీ నుంచి గెలిచాక నృత్యం చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయింది.అతిశీ చేసిన పనిపై ఆప్ ఎంపీ స్వాతి మలీవాల్ విమర్శలు గుప్పించారు. పార్టీ ఓడినా, ఓ సీఎంగా అతిశీ ఇలా చేయ్యడం ఏమిటని నిలదీశారు. అధికారం కోల్పోవడమే కాక, వ్యక్తిగతంగా ఓటమితో కేజ్రీ కుమిలిపోతున్నా.. ఇదేమీ పట్టనట్లు అతిశీ డ్యాన్స్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సిగ్గుపడాల్సిన విషయం అంటూ దుయ్యబట్టారు.వివాదాస్పద బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో అతిశీ గెలుపొందారు. అయితే, ఇది కూడా అంత సులువుగా ఏమీ దక్కలేదు. ఓట్ల లెక్కింపు సమయంలో తొలి నుంచి అతిశీ వెనుకంజలో ఉన్నారు. చివర్లో అనూహ్యంగా పుంజుకొని గెలుపు దక్కించుకున్నారు.ఇక ఆప్ 2014 నుంచి ఢిల్లీలో అధికారంలో ఉంది. పాలనా వైఫల్యాలు, కుంభకోణాలు, యమునా నది కాలుష్యం తదితరాలతో ఈసారి పరాజయం ఎదుర్కొంది. కాగా, అతిశీ సీఎం పదవికి ఆది వారం మధ్యాహ్నం రాజీనామా చేశారు.

# హైదరాబాద్ లో బీటెక్.. గుండె గట్టిగా పట్టుకోండి బాస్



**హైదరాబాద్ :**మీ పిల్లల్ని బీటెక్ చదివించాలనుకుంటున్నారా? హైదరాబాద్ మహానగరంలో అయితే మరింత బాగా ఉంటుందని భావిస్తున్నారా? అయితే.. త్వరలో తగిలే షాక్ కు ఇప్పటి నుంచే ప్రిపేర్ కావాల్సిందే. ఎందుకుంటే.. ఇప్పటికే తాము వసూలు చేస్తున్న ఫీజులకు అదనంగా భారీగా ఫీజులు వసూలు చేసేందుకు వీలుగా అనుమతుల కోసం ఆయా కాలేజీల యాజమాన్యాలు సరికొత్త ప్రతిపాదనలు సమర్పించిన కొత్త విషయం తాజాగా వెలుగు చూసింది.తెలంగాణ ప్రవేశాలు.. రుసుముల నియంత్రణ మండలికి సమర్పించిన ప్రతిపాదనలు చూస్తే.. ఒక ఏడాది బీటెక్ చదువు కోసం ఏకంగా రూ.3 లక్షల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. హాస్టల్ లో ఉండాలంటే ఆ ఖర్చు అదనం. ఇంత భారీగా పెంచేందుకు అనుమతులు కోరుతూ చేపట్టిన ప్రతిపాదనలు చూసినప్పుడు.. చదువు మరింత ఖరీదెక్కిన వైనం అర్థమవుతుంది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో 33 కళాశాలల్లో రూ.లక్ష.. దాని కంటే ఎక్కువగా ఉండగా.. ఈసారి ఆ కాలేజీల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. కాకుంటే.. ఫీజుల పెంపునకు ప్రభుత్వం అనుమతించాల్సి ఉంటుంది. అంతేకాదు.. తొలిసారి పలు కాలేజీల్లో ఫీజు రూ.2 లక్షల మార్కును చేరుకోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తెలంగాణప్ర రాష్ట్రంలో ప్రతి మూడేళ్లకోసారి ఇంజనీరింగ్ ఫీజులను సవరిస్తున్నారు. ప్రస్తుతం అమలవుతున్న ఫీజుల్ని 2022లో నిర్ణయించారు.పెంచిన ఫీజులు ఎవరికి వర్తిస్తాయంటే.. మొదటి సంవత్సరంలో విద్యార్థి నుంచి ఏ ఫీజు అయితే వసూలు చేస్తారో.. నాలుగేళ్లు అదే ఫీజును వసూలు చేస్తారు. అంటే.. కొత్తగా పెంచే ఫీజులు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో చేరే వారికి మాత్రమే వర్తిస్తాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాత ఫీజుల గడువు ముగుస్తుంది. కొత్త ఫీజుల లెక్క ప్రభుత్వ అనుమతితో ఓకే కానుంది.కొత్త ఫీజుల కోసం 157 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు అప్లై చేశాయి. కాలేజీల్లో సిబ్బంది వేతనాలు.. నిర్వహణ వ్యయం తదితర అంశాల్ని పరిగణలోకి తీసుకొని కొత్త ఫీజులను కమిటీ డిసైడ్ చేయనుంది. ఇక్కడో అంశాన్ని ప్రస్తావించాలి. కొన్ని కాలేజీలకు ఫీజులను పెంచగా.. కొన్నింటికి తగ్గింపులు చేస్తారు.

# ఆప్ ప్లస్ కాంగ్రెస్ 49.91 తప్పు ఇండియా కూటమిదే కదా ?



**ఢిల్లీ :**కలిసి ఉంటే కలదు సుఖం అని ప్రాథమిక విద్యాభ్యాసంలోనే చెబుతారు. కానీ రాజకీయ పార్టీలను నడిపే అధినేతలకు అది తెలియలేదా అన్నది ఒక ప్రశ్న. తెలిసినా పొలిటికల్ ఇగోలు దానిని డామినేట్ చేసిందా అన్నది మరో ప్రశ్న. లేకపోతే కళ్ళ ముందు కనిపిస్తున్న సత్యాలు అందరికీ అర్ధమవుతున్న విషయాలను సైతం పక్కన పెట్టి ఏటికి ఎదురీదడం వల్లనే బొక్క బోర్లా పడుతోంది ఇండియా కూటమి అంటే తప్పు ఎవరిది.ఇది ఈ రోజుది కాదు లోక్ సభ ఎన్నికల నుంచి ఇదే తంతు. సర్దుబాట్లు చేసుకోలేక కమల వికాసానికి దారులు చూపించిన వైనాలు 2024 ఎన్నికల్లో ఎన్నో కనిపించాయి. అయినా సరే నా రూట్ నాదే అన్న తీరున సాగుతున్న ఇండియా కూటమి మిత్రులు బీజేపీకి అప్పనంగా విజయాలను అప్పగించి చోద్యం చూస్తున్నారు అన్నదే అసలైన విశ్లేషణ.దానిని నిట్ట నిలువు నిదర్శనమే ఢిల్లీ శాసనసభ ఎన్నికలు. ఈ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా పోటీ చేసింది. అంతే కాదు ఇండియా కూటమి పెద్దన్న కాంగ్రెస్ కూడా సై అంటూ ఎన్నికల రేసులోకి వచ్చింది. ఈ రెండూ కలసి చివరికి చేసిందేంటి అంటే బీజేపీకి ఢిల్లీ కిరీటం నెత్తిన పెట్టడం. ఈ విషయంలో తప్పు రెండు పార్టీలదీ ఉంది అని అంటున్నారు.కాంగ్రెస్ ది జాతీయ పార్టీ అన్న అహంకారం. పైగా తమ అధికారాన్ని కొట్టి ఆప్ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది అన్నది కూడా మరో భావన. అంతే కాదు హర్యానా ఎన్నికల్లో పోటీకి దిగి ఆప్ తమకు నష్టం కలిగించింది అన్నది కూడా ఇంకో భావన. ఇలా ఆప్ మీద కాంగ్రెస్ కి చాలా కారణాలు ఉన్నాయి.ఆప్ విషయానికి వస్తే కాంగ్రెస్ ని మరీ తక్కువ చేసి చూడడం. ఎంత కాదనుకున్నా కాంగ్రెస్ ఢిల్లీని మూడు సార్లు ఏలింది. ఆ పార్టీకి ఎంతో కొంత ఓటు బ్యాంక్ ఉంది అన్నది మరచి ఆప్ నేల విడిచి సాము చేసింది. 2013లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే 48 రోజులలో కూలిపోయింది అన్న చేదు అనుభవం కూడా ఆప్ కి ఉంది. పైగా ఒకసారి చోటిచ్చి కాంగ్రెస్ జెండా పాతిస్తే ఎక్కడ తమ ఉనికి దెబ్బ తింటుందో అన్న సందేహాలు ఉన్నాయని అంటున్నారు. కాంగ్రెస్ ది ఇదే వైఖరి. ఆప్ ని ఓడిస్తేనే తాము ఎప్పటికైనా ఢిల్లీలో అధికారంలోకి రాగలుగుతామన్న దూరాలోచనలు.

ఇలా రెండు పార్టీలు ఈ విషయంలో మాత్రం కలసి కూడబలుక్కున్నట్లుగా వేరుగా పోటీ చేసి బంగారు పళ్ళెంలో బీజేపీకి అధికారాన్ని అప్పగించాయి. ఎవరికైనా ఈ విషయంలో డౌట్లు ఉంటే కేంద్ర ఎన్నికల సంఘం అందించిన ఈ అధికారిక వివరాలు ఒక్క సారి చూస్తే తెలిసిపోతుంది.ఈ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఓటు షేర్ 45.66 శాతం, ఆప్ కి వచ్చిన ఓటు షేర్ 43.57 శాతం, కాంగ్రెస్ కి వచ్చిన ఓటు షేర్ 6.34 శాతం. అంటే ఆప్ కాంగ్రెస్ కలిస్తే వచ్చిన ఓటు షేర్ అక్షరాలా 49.91 అని పక్కాగా లెక్క తేలుతోంది. ఇంతే కాదు పదమూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆప్ కాంగ్రెస్ ఓట్లు కలిపిస్తే బీజేపీ కంటే ఎక్కువగా వచ్చాయట. మరి అవన్నీ కలుపుకుంటే ఆప్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేవి కదా అన్నది ఒక చర్చ. కానీ ఇండియా కూటమి కట్టి అందులో అంతా ఒక్కటిగా ఉన్నామని చెప్పుకుంటూ ఎన్నికల్లో మాత్రం బీజేపీని గెలిపిస్తూ తామోదుతున్న ఈ రాజకీయ చిత్రాన్ని చూసిన ఎవరైనా ఏమనుకుంటారు అంటే ఆలోచించాల్సిందే.

# హైదరాబాద్ లో దారుణ హత్య.. పారిశ్రామికవేత్తను చంపేసిన మనమడు

**హైదరాబాద్ :**హైదరాబాద్ మహానగరంలో దారుణ హత్య ఒకటి వెలుగు చూసింది. పేరున్న ప్రముఖుడ్ని సొంత మనమడు అత్యంత దారుణంగా.. క్రూరంగా చంపేసిన వైనం షాకింగ్ గా మారింది. ప్రముఖ పారిశ్రామికవేత్త వెల్జాన్ గ్రూపు సంస్థల అధినేత వెలమాటి చంద్రశేఖర జనార్ధన (86)ను ఆయన మనమడు అత్యంత క్రూరంగా హత్య చేశారు. దీనికి ఆస్తి తగాదాలే కారణంగా భావిస్తున్నారు. నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొద్ది రోజులుగా ఆ కుటుంబంలో చోటు చేసుకుంటున్న ఆస్తి తగదాలే ఈ దారుణ ఘటనకు కారణంగా భావిస్తున్నారు.పోలీసులు వెల్లడించిన వివరాల్ని చూస్తే.. వెల్జాన్ కంపెనీకి ఇటీవల ఒక డైరెక్టర్ గా వెలమాటి చంద్రశేఖర జనార్ధన్ పెద్ద కుమార్తె కొడుకు శ్రీక్రిష్ణను కంపెనీకి డైరెక్టరుగా నియమించారు. మరో కుమార్తె కొడుకైన కిలారు కీర్తితేజ (29)కు రూ.4 కోట్ల విలువైన షేర్లను బదిలీ చేశారు. ఈ క్రమంలో కొన్నిరోజులుగా ఆస్తి కోసం గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కీర్తి తేజ తన తల్లి



సరోజినీదేవితో కలిసి తండ్రి ఇంటికి వచ్చారు. ఆస్తి పంపకాల విసయంలో తాతతో వాగ్వాదానికి దిగాడు.తండ్రికి టీ తెచ్చేందుకు సరోజినీదేవి ఇంట్లోకి వెళ్లగా. అదే అదునుగా కీర్తితేజ తన వెంట తెచ్చుకున్న కత్తితో తాతను 73సార్లు పొడిచారు. అరుపులు.. కేకలు విన్న సరోజినీదేవి పరుగున వచ్చి కొడుకును వారించబోయారు. ఆమెపై నాదాడి చేసి కత్తితో నాలుగుచోట్ల పొడిచాడు. అక్కడే ఉన్న కాపలాదారు వీరబాబు దగ్గరకు వచ్చేందుకు ప్రయత్నించగా.. రావొద్దని.. వస్తే చంపేస్తానని బెదిరించి అక్కడి నుంచి పరారయ్యాడు.

సరోజినీదేవి జూబ్లీహిల్స్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తాతను హత్య చేసిన కీర్తితేజను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనికి మాదకద్రవ్యాలకు బానిస అయ్యారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్యకు గురైన ప్రముఖ పారిశ్రామికవేత్త జనార్దన్ రావు విషయానికి వస్తే.. ఆయన తన సొంతూరు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి పలు దఫాలుగా రూ.40 కోట్లు.. తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.40 కోట్లు విరాళాలు ఇచ్చిన వైనాన్ని గుర్తు చేసుకుంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు స్వచ్ఛంధ సంస్థలకు విరాళాలు అందజేసిన ఆయన ఇంత దారుణంగా హత్యకు గురి కావటం.. అది కూడా సొంత మనమడి చేతిలో కావటం షాకింగ్ గా మారింది.

# ఆప్ నాయకత్వం ఆమెకేనా ?



**ఢిల్లీ :**ఆప్ అన్న పార్టీ పరిస్థితి ఉవ్వెత్తున ఎగిసి చతికిలపడిన చందంగా మారింది. ఏ అవినీతిని అయితే ఒక ఆయుధంగా మార్చుకుని జనాల మనసు చూరగొని ఆప్ పార్టీని పెట్టి ఏకంగా పదేళ్ళకు పైగా అధికారం చలాయించారో అదే అవినీతి ఆరోపణల విషయంలో జనాల ఆగ్రహానికి గురి అయి భారీ ఓటమిని చవిచూడడం ఆప్ కి ఇపుడు విధి విచిత్రంగా మారింది.ఒక ప్రభుత్వ అధికారిగా ఉంటూ అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాలుపంచుకున్న అరవింద్ కేజ్రీవాల్ అనే వ్యక్తి ఎవరూ ఊహించని విధంగా దేశ రాజకీయాల్లో దూసుకుని వచ్చారు. ఆయన 2012లో పార్టీని పెడితే ఏడాది తిరగకుండానే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి రికార్డు క్రియేట్ చేశారు.అయితే ఆనాడు ఆప్ కి 28 సీట్లే రావడం కాంగ్రెస్ తో కలసి సంకీర్ణం ఏర్పాటు చేసినా పొసగకపోవడంతో 48 రోజులు మాత్రమే క్రేజీవాల్ సీఎం గా ఉన్నారు. అలా తొలి దఫా కొంత విజయమే దక్కినా 2015, 2020లో మాత్రం ఆప్ బ్రహ్మాండమైన మెజారిటీని సొంతంగా సాధించింది. ఫలితంగా ఢిల్లీని పదేళ్ళ పాటు కేజ్రీవాల్ సీఎం గా పాలించగలిగారు.ఆయన హయాంలో ఢిల్లీలో అనేక కార్యక్రమాలు చేపట్టారు. అయితే రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన శీష్ మహల్ అన్న భవంతిని నిర్మించుకున్నారని అది విలావంతమైనదని బీజేపీ నేతలు చేసిన ఆరోపణలు జనాలు నమ్మారు. అలాగే లిక్కర్ స్కాం విషయంలో కూడా నిజముందని అనుకున్నారు. అందుకే ఈ ఫలితాలు వచ్చారు.ఇక కేజ్రీవాల్ అవినీతి చేయలేదని ఆప్ నేతలు ఎంత చెప్పినా బీజేపీ సాగించిన శక్తివంతమైన ప్రచారం దానికి తోడు అన్నా హజారే సైతం కేజ్రీవాల్ ని తప్పుపట్టడంతో అది జనంలోకి బలంగా పాతుకుని పోయింది. ఏది ఏమైనా కేజ్రీవాల్ కి ముందున్నది గడ్డు పరీక్ష అని అంటున్నారు.ఆయన జైలుకు వెళ్ళి వచ్చిన తరువాత తన సీఎం పదవిని రాజీనామా చేసి అతిషిని కొత్త సీఎం చేశారు. ఇపుడు ఆయన ఏకంగా ఎమ్మెల్యే సీటు నుంచే ఓటమి చూశారు. అంతే కాదు ఆయన పార్టీ పరాజయం పాలు అయింది. ఇక బీజేపీ అధికారంలోకి వస్తే ఆప్ ప్రభుత్వం చేసిన అవినీతి మీద సిట్ ని వేస్తామని చెబుతోంది. ఇవన్నీ చూస్తూంటే కేజ్రీవాల్ ని కేసుల ఉచ్చులోలోకి దించుతారేమో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆప్ శాసనసభ పక్ష నేతగా మాజీ సీఎం అతిషీనే ఉంటారని అంటున్నారు. దానితో పాటు ఆప్ జాతీయ కన్వీనర్ పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేస్తారా అన్న చర్చ కూడా ఉంది. ఆయన బీజేపీకి టార్గెట్ కాబట్టి పార్టీ నిలబడాలీ అంటే కనుక కచ్చితంగా సమర్ధుడైన మరో నాయకుడికి పగ్గాలు అప్పగిస్తారా అన్నది కూడా చర్చగా సాగుతోంది.ఓటమి తరువాత కేజ్రీవాల్ తాను రాజకీయాల్లోకి వచ్చింది ప్రజా సేవ చేసేందుకే అని గతాన్ని గుర్తు చేసుకుని కాస్త భావోద్వేగానికి గురి అయ్యారు. మరి ఆయనకు అధికారం పదవుల మీద ఆశ అని ఒకనాటి గురువు అన్నా హజారే లాంటి వారే అంటున్న వేళ కేజ్రీవాల్ కీలకమైన సంచలనమైన నిర్ణ యం తీసుకుంటే కనుక ఆప్ నాయకత్వం బాధ్యతలు కూడా అతిషీకే వెళ్తాయా అన్న చర్చ జోరుగా సాగుతోంది. ఒక వేళ ఆమె కాకపోతే ఆయన సతీమణికి అయినా ఈ బాధ్యతలు అప్పగించి తాను పార్టీలో ఒక నాయకుడిగా ఉంటూ మళ్ళీ క్షేత్ర స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తారా అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం.

# కౌంట్ డౌన్ షురూ - గ్రేటర్ పీఠం నిలిచేనా, బిగ్ ట్విస్ట్

**హైదరాబాద్ :**గ్రేటర్ హైదరాబాద్ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. మేయర్ పైన అవిశ్వాసం పైన చర్చ కీలక మలుపు తీసుకుంది. బీఆర్ఎస్ అవిశ్వాసం పైన వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ కు ధీటుగా రేవంత్ టీం కొత్త యాక్షన్ ప్లాన్ సిద్దం చేస్తోంది. అవిశ్వాసం పెట్టేందుకు ఈ నెల 11 తరువాత అవకాశం దక్కుతుంది. దీంతో, బీఆర్ఎస్ క్యాంప్ లో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసు కొంటున్నాయి. మరి.. అవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తారా.. సాధ్యమేనా.. ఏం జరుగు తోంది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కేంద్రంగా ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయి. మేయర్ పై అవిశ్వాసం దిశగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. రేపు (ఫిబ్రవరి 11) గ్రేటర్ పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి



కానుంది. దీంతో, 11వ తేదీ తరువాత ఎప్పుడైనా అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు అవకాశం దక్కుతుంది. బీఆర్ఎస్ ఇప్పటికే జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలపై అవిశ్వాసం పెట్టేందుకు కసరత్తు ప్రారంభించింది. దీంతో, గ్రేటర్ లో పార్టీల బలా బలాలు కీలకంగా మారుతున్నాయి.ఇదే సమయంలో బీజేపీ కార్పొరేటర్లతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశం ఆసక్తి కరంగా మారింది. మాజీ మంత్రి కేటీ ఆర్తో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశం ఫిక్స్ అయింది. అవిశ్వాసం పెట్టాలని గులాబీ కార్పోరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మంత్రాంగంతో కాంగ్రెస్ అప్రమత్తం అయింది. మంగళవారం కాంగ్రెస్ కార్పోరేటర్లతో మేయర్ సమావేశం కానున్నారు. తమ పార్టీ తరఫున కార్పొరేటర్గా గెలిచి జీహెచ్ఎంసీ మేయర్ పదవిని చేపట్టిన విజయలక్ష్మి కాంగ్రెస్లోకి మారటంతో బీఆర్ఎస్ ఈ అవిశ్వాస తీర్మానం పైన ఆలోచన చేస్తోంది.

# సముద్రంలో పెను భూకంపం సునామీ హెచ్చరికలు జారీ!



**ఇండోనేషియా :**డిసెంబర్ 26 - 2004న హిందూ మహాస ముద్రంలోని సుమత్రా, ఇండోనేషియా దేశాలకు దక్షిణ తీర కేంద్రంగా ఏర్పడిన సునామీ ఏ స్థాయిలో ప్రపంచాన్ని వణికించిందనే సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో 14 దేశల్లో సు మారు 2,30,000 మంది బలైపోయారు. దీం తో... సునామీ అనే పదం వినిపిస్తేనే సముద్ర తీర ప్రాంత వాసులు వణికిపోతారు. ఈ నేప ధ్యంలో తాజాగా మరోసారి సముద్రంలో భూకంపం సంభవించింది.అవును... కరేబియన్ సముద్రంలో పెను భూకంపం సంభవించింది. దీని తీవ్రత అసాధారణంగా నమోదు కావడం వల్ల సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. తాజా భూకంప ప్రభావం ఆరు దేశాలపై పడిందని చెబుతున్నారు. దీంతో.. ఇప్పటికే తీర ప్రాంతాలు పోటెత్తిన పరిస్థితి. మరోపక్క పలు చోట్ల సముద్రం ఇప్పటికే ముందుకువచ్చిందని చెబుతున్నారు. ముందుకొస్తున్న అలలు వణికిస్తున్నాయని చెబుతున్నారు.భారత కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో కరేబియన్ సముద్రంలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.6గా రికార్డైనట్లు చెబుతున్నారు. హొండరస్ కు ఉత్తరదిశగా సుమారు 32 కిలోమీటర్లు.. కేమన్ ఐలండ్స్ కు నైరుతి దిశగా సుమారు 209 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే వెల్లడించింది.ఈ సమయంలో భూకంప తీవ్రత అసాధారణంగా ఉండటం వల్ల నేషనల్ వెదర్ సర్వీస్.. సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రధానంగా.. ప్యూర్టోరికో, యూఎస్ వర్జిన్ ఐలాండ్స్ కు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. అయితే.. ఆ ప్రభావం కనిపించకపోవడంతో 45 నిమిషాల తర్వాత వాటిని ఉపసంహరించుకుంది. అయినప్పటికీ తీరంలో అలల విషయంలో హెచ్చరికకు చేసింది.

# కిరణ్ రాయల్ ఇష్యూ.. జనసేన యాక్షన్ ఏమిటి?




**కృష్ణాజిల్లా :**పార్టీ క్రమశిక్షణ విషయంలోనూ, ఆడపిల్లల రక్షణ విషయంలోనూ పవన్ కల్యాణ్ చాలా స్ట్రిక్ట్ అనే సంగతి తెలిసిందే. ఒక అన్నగా ఆడపిల్లలకు ఆయన ఎప్పుడూ అండగా ఉంటానని చెబుతారు. ఈ నేపథ్యంలోనే కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై ఆరోపణలు వచ్చిన వెంటనే.. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంచుతున్నామంటూ జనసేన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.ఆ సంగతి అలా ఉంటే... ఇటీవల జరిగిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. ఉమ్మడి కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు వద్ద ఏర్పాటు చేసిన కోడి పందేల బరుల వద్ద స్థానిక జనసేన నేత ముప్పా గోపాలకృష్ణ.. పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో.. క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేస్తున్నట్లు జనసేన పార్టీ హైకమాండ్ ప్రకటించింది.ఈ నేపథ్యంలో పై రెండు ఉదాహరణలను పరిగణలోకి తీసుకున్న పలువురు.. కిరణ్ రాయల్ విషయంలో జనసేన యాక్షన్ ఏమిటి అనే ప్రశ్న లెవనెత్తుతున్నారు. పవిత్రమైన తిరుపతి లాంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో కిరణ్ రాయల్ నోటి నుంచి జాలువారిన ఆ పదప్రయోగాలను అసహ్యించుకుంటున్నారని చెబుతున్నారు.కాగా.. తాజాగా తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఓ మహిళతో అసభ్యంగా మాట్లాడిన ఆడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బాధిత మహిళ లక్ష్మీ తనకు కిరణ్ రాయల్ రూ.1.20 కోట్లు ఇవ్వాలని.. అతనివల్లే తాను ఆత్మహత్య చేసుకుంటానంటూ వీడియో విడుదల చేశారు. ఇదే సమయంలో.. ఆమెతో అత్యంత నీచంగా మాట్లాడినట్లు ఉన్న ఆడియోలు బయటకొచ్చాయి.మరోవైపు కిరణ్ రాయల్ ను సొంతపార్టీ నేతలే దూరం పెట్టారని అంటున్నారు. ఇందులో భాగంగా.. తిరుపతి నుంచి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ కిరణ్ రాయల్ తో సఖ్యత లేదని చెబుతున్న పరిస్థితి. పైగా.. ఈ స్థాయిలో వీడియోలు, ఆడియోలు బయటకు వచ్చిన వేళ.. పరిస్థితి పరింత దయణీయం అని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే.. ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కాళ్లు, చేతులు విరగ్గొడతాననే పవన్ కల్యాణ్ హెచ్చరికలు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. దీంతో.. కిరణ్ రాయల్ విషయంలో పవన్ కల్యాణ్ యాక్షన్ ఏమిటి అనేది ఆసక్తిగా మారింది.

# 1956-93.. ఢిల్లీకి అసెంబ్లీనే లేదు.. ఎందుకో తెలుసా?



**ఢిల్లీ :**ఉన్నది 70 సీట్లే అయినా దేశ రాజధాని ఢిల్లీ 'అసెంబ్లీ' ఎన్నికలు ప్రస్తుతం అత్యంత చర్చనీ యాంశంగా మారాయి. కారణం.. దాదాపు 11 ఏళ్ల కిందటనే ఢిల్లీలో బీజేపీ గద్దెనెక్కినా.. 'ఢిల్లీ'ని మాత్రం దక్కించు కోలేక పోవడం. అసలు 27 ఏళ్లయింది అక్కడ కమ లం పార్టీ గెలిచి. వరుసగా పదేళ్లు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని ఓడించడమే కాక.. తమకు కంట్లో నలుసులా మారిన ఆప్ అధినేత కేజ్రీవాల్ నూ ఓడించింది కమలం. అందుకే ఈ ఎన్నికలు చాలా ప్రత్యేకంగా నిలిచాయి.స్వాతంత్రం సాధించాక ఐదేళ్లకు అంటే 1952లో ఢిల్లీ అసెంబ్లీకి తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. అయితే, నాలుగేళ్లు మాత్రమే శాసన సభ కొనసాగింది. మళ్లీ ఆ తర్వాత 1993 వరకు ఎన్నికలు నిర్వహించలేదు. అసలు అసెంబ్లీనే మనుగడలో లేదు.ఏపీ ఏర్పాటుతో..1956 నవంబరు 1న అమల్లోకి వచ్చిన రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణ-ఆంధ్రా కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఇదే సమయంలో ఢిల్లీ రాష్ట్ర హోదాను కోల్పోవడం గమనార్హం. కేంద్ర పాలిత ప్రాంతం (యూటీ)గా మారింది. దీంతోపాటు ఢిల్లీ మున్సిపల్ చట్టం వచ్చింది. అప్పుడు 56 మంది ఎన్నికైన, లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) నియమించిన ఐదుగురు సభ్యులు ఇందులో ఉండేవారు. వీరు కేవలం డివిజన్ కార్పొరేటర్ స్థాయి అన్నమాట. వీరికి శాసనాధికారాలు ఉండవు. 1991లో 69వ సవరణ ద్వారా ఢిల్లీ అసెంబ్లీ మళ్లీ మనుగడలోకి వచ్చింది. అయితే, పూర్తి అధికారాలు ముఖ్యమంత్రి చేతిలో ఉండవు. దేశ రాజధాని కావడంతో చాలావరకు కేంద్రం పరిధిలో ఉంటాయి.అసెంబ్లీ పునరుద్ధరణ తర్వాత 1993లో జరిగిన తొలి ఎన్నికల్లో బీజేపీనే గెలిచింది. అప్పట్లో మదన్ లాల్ ఖురానా, సాహెబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ సీఎంలుగా పనిచేశారు. 1998లో మాత్రం కాంగ్రెస్ గెలిచింది. 2014 వరకు ఆ పార్టీనే అధికారంలో ఉంది.

# స్థానిక సంస్థల ఎన్నికలలో నోటా



స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవాలకు చెక్ పెట్టిందట ఎన్నికల సంఘం. స్థానిక సంస్థల ఎన్నికలు ఏకగ్రీవాలు చేయాలన్న సర్కారు కి షాక్ ఇచ్చింది ఎన్నికల సంఘం.ఏకగ్రీవాలకు ఎన్నికల సంఘం చెక్ పెడుతూ.. నోటాతో పోటీ పెట్టనుందట ఎన్నికల సంఘం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా ఒక్క నామినేషన్ నమోదైనా నోటాను రెండో పోటీదారుగా పేర్కొంటూ ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని వార్తలు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాలపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.దీనిపై ఈనెల 12న రాజకీయ పార్టీలతో చర్చించనుంది.

అయితే పార్టీలు ఓకే చెప్పినా ప్రభుత్వం దీనికి అంగీకరిస్తుందా అనేది చూడాల్సి ఉందని అంటున్నారు. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏపీలో కూటమి ఎప్పటివరకూ సేఫ్ అంటే ? విష్ణుకుమార్ రాజు షాకింగ్..!



**విశాఖ:**ఏపీ బీజేపీలో నిత్యం సంచలన వ్యాఖ్యలు చేసే సీనియర్ నేత, అసెంబ్లీలో ఆ పార్టీ శాసనస భాపక్ష నేత కూడా అయిన విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఇవాళ మరోసారి తనదైన శైలిలో బాంబు పేల్చారు. రాష్ట్రంలో కూటమి, కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎప్పటివరకూ సేఫ్ గా ఉంటాయో విష్ణుకుమార్ రాజు తేల్చిచెప్పేశారు. దీంతో విష్ణు వ్యాఖ్యలు కూటమితో పాటు అన్ని రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశమవుతున్నాయి.రాష్ట్రంలో విపక్ష వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఇవాళ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా జగన్ 2.0 అంటూ తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలపై విష్ణు స్పందించారు. రాష్ట్రంలో జగన్ ఉన్నంతకాలం ఇక్కడ కూటమికి ఎలాంటి ఢోకా లేదని ఆయన తేల్చిచెప్పేశారు. అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీ ఉన్నంతవరకూ ఎన్డీయేకు వచ్చిన ఇబ్బందేమీ లేదని విష్ణు తెలిపారు.ఎప్పుడు ఎన్నికలు జరిగినా వీరే తమను కాపాడతారన్న అర్థం వచ్చేలా విష్ణు వ్యాఖ్యలున్నాయి.తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ..

ఆయన మాటలు సినిమాల్లో సరిపోతాయని,, నిజ జీవితంలో ఇలాంటి మాటలు సూట్ కావని విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు. అసభ్యంగా మాట్లాడే మంత్రులను కూటమి పార్టీల్లోకి ఎప్పుడూ తీసుకోమని మరో ప్రశ్నకు సమాధానంగా ఆయన వెల్లడించారు. రిషికొండ ప్యాలెస్‌లో ఒక హైకోర్టు బెంచ్ పెడితే మంచిదని విష్ణు తన వ్యక్తిగత అభిప్రాయంగా సలహా ఇచ్చారు. భవిష్యత్తులో కూటమికి విజయాలే వస్తాయని, వైసీపీకి ఇక ఓటములు తప్పవని ఆయన జోస్యం చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2.0 అంటూ ఊహల్లో విహరిస్తున్నారన్నారు. జగన్ మానసిక సమస్యతో బాధపడుతున్నారన్నారు.


## బెజవాడ గోడౌన్లో రూ.2.5 కోట్ల ఐఫోన్ల దోపిడీ-24 గంటల్లోనే దొరికిపోయిన యూపీ ముఠా.!

**విజయవాడ:**విజయవాడలో నాలుగు రోజుల క్రితం ఓ భారీ దోపిడీ జరిగింది. నగర శివారు ప్రాంతమైన ఎనికేపాడులో ఉన్న ఓ ఐఫోన్ గోడౌన్ కు కన్నమేసిన ఉత్తర్ ప్రదేశ్ ముఠా.. ఏకంగా 2.5 కోట్ల విలువైన ఫోన్లను ఎత్తుకుపోయింది. అత్యంత చాకచక్యంగా సీసీ కెమెరాలను కూడా ఏమార్చి ఈ ముఠా చేసిన దోపిడీని పోలీసులు అంతకంటే చాకచక్యంగా 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుల్ని ఒడిషా-బీహార్ సరిహద్దుల్లో పట్టుకుని విజయవాడకు తరలిస్తున్నారు. అయితే ఈ దోపిడీ విధానం పోలీసులకు సైతం షాకిచ్చింది.ఈ రోజుల్లో ఎక్కడైనా దొంగతనం జరిగిందంటే చాలు పోలీసులు సీసీ ఫుటేజ్ ల కోసం వెతుకుతున్నారు. దీంతో ఎనికేపాడులో ఉన్న ఇన్ గ్రామ్ ఐఫోన్ గోడౌన్ లో జరిగిన దోపిడీలో యూపీ ముఠా ముందుగా సీసీ కెమెరాలను మరో దిక్కుకు తిప్పేసి, వాటి వైర్లు కత్తిరించేసి చాలా పకడ్బందీగా దోపిడీ చేసింది. గోడౌన్ రేకులు తొలగించి వాటిలో నుంచి కిందకు దిగి ముఠా సభ్యులు వందల ఐఫోన్లను చాలా



తెలివిగా ఎత్తుకుపోయారు. దీంతో కేసు నమోదు చేసిన విజయవాడ పటమట పోలీసులు రంగంలోకి దిగారు.ఇన్‌గ్రాం మైక్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 5వ తేదీ అర్ధరాత్రి 12.58 గంటల సమయంలో ఇద్దరు యూపీ ముఠా దొంగలు గోడౌన్ వెనుక వైపు గోడ దూకి ప్రవేశించినట్లు తేలింది. ముందు వైపు సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా వీరిని చూడలేదు. గోడౌన్?అనుకుని వాటర్ ట్యాంకు కోసం నిర్మించిన గదిపైకి ఎక్కి కట్టర్‌తో రేకులు కత్తిరించి చొరబడ్డారు. లోపల ఉన్న సీసీ కెమెరాల కేబుళ్లు కట్ చేశారు. అనంతరం లోపలికి ప్రవేశించి ఐఫోన్లు ఎత్తుకెళ్లిపోయారు.గోడౌన్ లో మొత్తం 6 కోట్ల విలువైన వస్తువులు ఉన్నట్లు తేల్చారు. యాపిల్, హెచ్‌పీ, లెనోవా, డెల్ కంపెనీల ఫోన్లు, ల్యాప్ టాప్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఉన్నాయి. వీటిలో ఖరీదైన వస్తువులను మాత్రం ఎంచుకుని ఎత్తుకుపోయారు.ఈ చోరీలో మొత్తం 171 యాపిల్ ఐఫోన్లు, 75 యాపిల్ ఇయర్ బడ్స్, రెండు ఐప్యాడ్‌లు దోచుకెళ్లారు. ఇలా మొత్తం రూ.2.5 కోట్లు విలువ చేసే 371 వస్తువులు దోచుకెళ్లినట్లు పోలీ సులు గుర్తించారు. అనంతరం మధ్యప్రదేశ్ రిజిస్ట్రేషన్ మారుతీ ఎర్టిగా కారులో గన్నవరం వైపు వెళ్లారు. దీంతో ఫాస్టాగ్ ఆధారంగా కారు వివరాలు గుర్తించారు. చెన్నై-కోల్‌కతా జాతీయ రహ దారిపై ప్రయాణిస్తున్నట్లు తెలుసుకున్నారు. అనంతరం ఒడిశా దాటి బిహార్‌లోకి ప్రవేశిస్తున్నట్లు తెలుసుకుని అక్కడి పోలీసులను అలర్ట్ చేసి పట్టుకున్నారు. వీరిని విజయవాడకు తెస్తున్నారు.

## మహాకుంభ మేళాలో మరో అగ్నిప్రమాదం..



**ప్రయాగ్‌రాజ్ :** ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ మేళాలో మరోసారి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం అయిన మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం జరగడం ఇది మూడోసారి. జనవరి 19, జనవరి 30వ తేదీల్లో మంటలు చెలరేగగా తాజాగా ఈరోజు ఆదివారం సెక్టార్-23 ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది.ఇప్పటికే చాలా టెంట్లు దగ్ధమవ్వగా.. సీనియర్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది.

# అరుణాచలం, కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్‌కు ఏపీలో హాల్ట్ స్టేషన్లు



**అరుణాచలం:** ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. తిరువణ్ణామలై (అరుణాచలం)- రామేశ్వరం-కన్యాకుమారి పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రవేశపెట్టింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. మార్చి 21వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో తిరువణ్ణామలై- రామేశ్వరం- మధురై- కన్యాకుమారి, తిరువనంతపురం- తిరుచ్చి- తంజావూరు ఉన్నాయి. తిరువణ్ణామలైలో అరుణాచలేశ్వరుడిని దర్శించుకోవచ్చు. రామేశ్వరం- రామేశ్వర స్వామి ఆలయం, మధురై- మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారి- కుమారి అమ్మన్ ఆలయం, వివేకానంద రాక్ మెమోరియల్‌ను సందర్శించవచ్చు.తిరువనంతపురంలో అనంత పద్మనాభస్వామి ఆలయం, తిరుచ్చిలో శ్రీరంగనాథ స్వామి దేవస్థానం, తంజావూరులో బృహదీశ్వర ఆలయాలను దర్శించు కోవచ్చు. తంజావూరుతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. అక్కడి నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,250 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,240 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీలో పెద్దలకు 21,880, పిల్లలకు 20,700 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీలో ఉంటుంది.

# నేను మగాడిని అక్రమ సంబంధం పెట్టుకుంటా జనసేన నేత..ఏపీ సేఫ్ హ్యాండ్స్ ఎక్కడా..?

**తిరుపతి:**ఏపీలో అధికార పార్టీలకు చెందిన నాయకుల రాసలీలలు వీడియోల ట్రెండ్ నడుస్తోంది. అధికారంలో ఉన్న మూడు పార్టీలకు చెందిన నాయకుల లైంగిక వేధింపులకు పాల్పడ తుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆ మధ్య తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో మొదలైన ఈ తతంగం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.జిల్లా మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మీతో టీడీపీ ఎమ్మెల్యే కోనేటి శృంగారం చేసిన వీడియో లీక్ అయిన సంగతి తెలిసిందే.తనని లైంగికంగా టీడీపీ ఎమ్మెల్యే లొంగదీసుకున్నారని వరలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీనికి సంబంధించిన వీడియోలు సైతం బయటకు రావడంతో కోనేటి ఆదిమూలంను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది.ఆ తర్వాత టీడీపీతో పాటు, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన కొందరు నాయకులు మహిళలతో పెట్టుకున్న లైంగిక సంబంధాలు వెలుగు చూశాయి. తాజాగా తిరుపతి జనసేన నాయకుడు కిరణ్ రాయల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కిరణ్ రాయల్ చీకటి బాగో తాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.కిరణ్ రాయల్ నిజస్వరూపాన్ని ఓ మహిళ బయటపెట్టింది. కిరణ్ రాయల్ మోసాన్ని వివరిస్తూ ఓ మహిళ విడుదల చేసిన వీడియో కలకలం



రేపిన సంగతి తెలిసిందే.. కిరణ్‌రాయల్ తనను బెదిరించి.. రూ. కోటికిపైగా నగదు, 25 సవర్ల బంగారం కాజేసి ఆర్థిక ఇబ్బ ందుల్లోకి నెట్టేశాడని.. అందుకే తాను ఆత్మహత్య చేసుకుం టున్నానంటూ లక్ష్మి అనే మహిళ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఇదిలా ఉంటే కిరణ్ రాయల్ మరో అమ్మాయితో మాట్లాడిన ఆడియో కాల్ ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆ ఆడియో రికార్డింగ్ వింటే వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధం ఉన్నట్టు తెలుస్తోంది.కిరణ్ రాయల్ ఆ అమ్మాయిని లోబర్చుకుని, ఆమెను ఆర్థికంగా ఉపయోగించుకున్నట్టు స్పష్టం అవుతోంది. పోలీసులకు ఫిర్యాదు చేస్తానని సదరు యువతి హెచ్చరిం చినప్పటికీ కిరణ్ రాయల్‌లో మార్పు కనిపిం చలేదు.పైగా ఏ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తావని ఆమెను బెదరించాడు. నువ్వు నాతో అక్రమ సంబంధం పెట్టుకున్నావ్, నేను మగాడిని ఎంతమందితో అయినా అక్రమ సంబంధం పెట్టు కుంటా అంటూ కిరణ్ రాయల్ హేళనగా మాట్లాడాడు.ఆ యు వతిని ఆర్థికంగా, లైంగికంగా వాడుకున్న తర్వాత కిరణ్ రాయల్ మరో అమ్మాయిని బుట్టలో వేసుకున్నాడు.ఆమెకి తెలియకుండానే మరో అమ్మాయితో ప్రేమాయణం.పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆ అమ్మాయి నుంచి కూడా డబ్బు, బంగారం కాజేసిన కిరణ్ రాయల్‌దీన్ని ప్రశ్నించినందుకే ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.ఇదిలా ఉంటే కిరణ్ రాయల్ మరో అమ్మాయితో ఉన్న వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.స దరు మహిళ కిరణ్ రాయల్‌కు గొలుసు గిఫ్ట్‌గా ఇచ్చి ఐ లవ్ యు చెప్పగా, ఐ లవ్ యు టూ అంటూ అతను చెప్పడం జరిగింది. జనసేన సేన పార్టీ నాయకుడు గురించి ఇంత రచ్చ జరుగుతున్న ఆ పార్టీ నాయకత్వం దీనిపై నోరు మెదపడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏపీ సేఫ్ హ్యాండ్స్ అని చెప్పిన వారంత ఇప్పుడు ఎక్కడ ఉన్నారంటూ మహిళలు ప్రశ్నిస్తున్నారు.

# రికార్డు ఉష్ణోగ్రతలు ఎండల పై బిగ్ అప్డేట్, బీ అలర్ట్



**హైదరాబాద్ :**వేసవి ప్రారంభంలోనే ఎండలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. తాజాగా దేశంలోనే అత్యధికంగా నందిగామలో 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అనేక ప్రాంతాల్లో వేడి వాతావరణం కొనసా గుతోంది. పగటి ఉష్ణోగ్రతలు క్రమేణా పెరుగుతున్నాయి. సాధా రణం నుంచి రెండు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆకస్మికంగా వస్తున్న మార్పులతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.రికార్డు స్థాయిలోఏపీ, తెలంగాణలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. ఏపీలోని నందిగామలో వరుసగా ఐదో రోజు దేశంలోనే అత్యధికంగా 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు రోజులు పొడి వాతావరణం కొనసాగుతుందని, పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోద వుతాయని వాతావరణ శాఖ తెలిపింది. గత వారం రోజులుగా ఎండ తీవ్రత కనిపిస్తున్నా.. రెండు రోజు లుగా పెరిగిపోయింది. అప్రమ త్తంగాలుల కారణంగా తెలం గాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే రాష్ట్రంలో క్రమంగా తేమ శాతం తగ్గుతుందని చెప్పింది. సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవతున్నాయని వెల్లడించింది. కాగా, ప్రస్తుత వేడి తీవ్రత మరో వారం రోజుల వరకు ఉండే అవకాశం ఉందని.. క్రమేణా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. వేకువ జామున కొన్ని ప్రాంతాల్లో మంచు కురుస్తోంది. కానీ, 9 గంటల నుంచి పెరుగుతున్న ఎండ మధ్యాహ్నం సమయానికి గరిష్ఠానికి చేరుతోంది. దీంతో, పసి పిల్లలతో పాటుగా వృద్ధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.నెలాఖరు నుంచితెలంగాణలో చాలా ప్రాంతాల్లో 32 నుంచి 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతా వరణ అధికారులు తెలిపారు. ఉదయం పూట 16 డిగ్రీల నుంచి 18, 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయని పేర్కొన్నారు.హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి, మరో నాలుగైదు రోజులు కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. తర్వాత ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గి మళ్లీ ఫిబ్రవరి నెలాఖరులో పెరిగే అవకాశముందని అధికారులు వెల్లడించారు.

# అమరావతి రైతుల విలవిల అప్పులు, సేల్ డీడ్లు

**అమరావతి :**అమరావతి రైతులు ఆవేదనలో ఉన్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇప్పుడు ఆర్థికంగా సహకారం అందటం లేదు. బ్యాంకులు అప్పులు ఇవ్వటం లేదు. చేతిలో ఉన్న భూమి రాజధాని కోసం త్యాగం చేసారు. ప్రభుత్వం ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ససేమిరా అంటున్నాయి. దీంతో, ఎక్కడా అప్పు పుట్టటం లేదు. దీంతో, ప్రయివేటు ఫైనాన్సర్ల ను ఆశ్రయిస్తున్నారు. తమకు ప్లాట్లు అమ్మినట్లు సేల్‌డీడ్లు రాయించుకొని అప్పు ఇస్తున్నారు. దీంతో, ఇప్పుడు రైతులు ఆవేదన చెందుతున్నారు. అమరావతి రైతుల్లో ఆవేదన కనిపిస్తోంది. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు అప్పు ఎక్కడా అందటం లేదు. బ్యాంకుల్లో రుణాలు ఇవ్వటం లేదు. చేతిలో భూమి లేకపోవటంతో వ్యవసాయ పరపతి సంఘాలూ



రుణాలివ్వడం లేదు. దీంతో, ప్రయివేటు ఫైనాన్షియర్లను ఆశ్రయించి తమ ప్లాట్ల సేల్ డీడ్ రాసి మరీ రుణాలు తెచ్చుకోవాల్సి వస్తోంది. గతంలో రైతులకు పొలాల పైన వ్యవసాయ రుణాలు వచ్చేవి. పొలాను బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు పొందే అవకాశం ఉండేది. కానీ, ఇప్పుడు ఆ వెసులుబాటు అమరావతి రైతులు కోల్పోయారు.

రాసిపెట్టుకోండి... ఈనెల 15లోగా ఈ రాశులు కోటీశ్వరులవుతున్నారుప్రభుత్వానికి రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్ల పైరుణాలు ఇవ్వాటానికి బ్యాంకులు విముఖత వ్యక్తం చేస్తున్నాయి. ఇక, వ్యక్తిగత అవసరాల కోసం అప్పు పొందాలంటే ఈ ప్లాట్లను అమ్మినట్లు ప్రయివేటు ఫైనాన్షియర్లు రిజిస్టర్ చేయించుకుంటు న్నారు. అధిక వడ్డీలతో పాటుగా రిజిస్టర్ ఖర్చులు కూడా రైతులే భరిస్తున్నారు. అప్పు తీర్చిన తరువాత తిరిగి తమ పేరుతో రిజిస్టర్ చేయాల్సి వస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బాలాజీ దేవాలయ అభివృద్ధికి కృషి : రాజ్ కుమార్ రెడ్డి

**బాలజీ దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి బోరు ఏర్పాటు**

**రూ.31వేల విలువైన హుండి అందజేత**



**నారాయణపేట: ఫిబ్రవరి 09** :నారాయణపేట జిల్లా ఎక్లస్ పూర్ లోని బాలాజీ దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి బోరును వేయించడం జరిగింది. రూ.31వేల వ్యయంతో తయారు చేయించిన హుండిని దేవాలయానికి అందజేసినట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాలయంలో నీటి బోరు లేని కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారని దేవాలయ నిర్వాహకులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. భక్తులు, సిబ్బంది అవసరాల దృష్ట్యా దేవాలయ ఆవరణలో నీటి బోరును ఏర్పాటు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వా హకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, హనుమంతు, శ్రీనివాస్, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చడీ చప్పుడు కాకుండా అర్ధ రాత్రి నిర్మాణంలో ఉన్న ఇల్లును కూల్చేసిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్



**కౌటాల: ఫిబ్రవరి 9,** : కౌటాల మండల కేంద్రంలో గత శుక్రవారం రోజున అర్ధరాత్రి సమయంలో ఇంటి యజమాని అల్లూరి వసంతరావు కు తెలియకుండా ఇంటి నిర్మాణంలో ఉన్న ఇల్లుని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్ళు కూల్చి వేయడం జరిగింది. బాధితుడు నేను ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తిని, నాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నా ఇల్లు ని కూల్చారని ఆవేదన వ్యక్తా చేశాడు.నాకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలవరకు ఖర్చు అయ్యిందని చెప్పాడు. నేను గతం లో భూమి ని కొని గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకున్నప్పటికి కూడా ఇలా చెప్పకుండా ఇల్లు కూల్చారని చెప్పడం జరిగింది. నేను కట్టుకుంటున్న ఇంటి చుట్టు సుమారు 120 ఇల్లులు ఉన్నపుడు నా ఇల్లే ఎందుకు కూల్చారు అని మోరపెట్టుకున్నాడు.

## మొబైల్ ఫోన్ ఇవ్వనందుకు పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య



**కౌటాల: ఫిబ్రవరి 09,** :మండల కేంద్రంలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని స్టడీ మెటీరియల్ కోసం తల్లిని ఫోన్ ఇవ్వాల్సిందిగా అడిగింది.తల్లి ఫోన్ ఇవ్వడానికి నిరా కరించడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యచేసుకుంది.క్షణికావేశం లో పిల్లలు తీసుకున్న నిర్ణయాలు తల్లితండ్రులకు తీరని కడుపుకోతని మిగిలిస్తున్నాయి.

## ఘనంగా గుర్రంపోడు జెడ్పీహెచ్చెస్ 2004-05 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



**గుర్రంపోడు:ఫిబ్రవరి 09** :గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువ,మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటపాటలతో, ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణయ్య, కృష్ణారెడ్డి, రఘుపాల్ రెడ్డి, లింగారెడ్డి, కలీం,వెంకటేశ్వర గుప్త, రావుల వెంకటనారాయణ గౌడ్, వద్దిరెడ్డి నరసింహారెడ్డి పూర్వ విద్యార్థులు తేలుకుంట్ల చాణక్య, కూనూరు సైదిరెడ్డి,మేకల కోటిరెడ్డి, షేక్ ఇస్మాయిల్,కట్ట రమేష్,సతీష్,ముద్దం శంకర్, విజయ,ఇందిర, పద్మ,దేవి తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ పూజ కార్యక్రమం



**చెన్నారావుపేట: 9 ఫిబ్రవరి :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,లింగగిరి గ్రామంలో శనివారం గౌడ కుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ పూజ కార్య్ర కమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నర్స ంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి.శ్రీ కంఠమహేశ్వర స్వామి అనుగ్రహం గౌడ కులస్తులపై ఎల్లవేళలా ఉండాలని కోరుతూ వేదమంత్రాలతో ఆలయ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లింగగిరి గ్రామ గౌడ సంఘం సభ్యులు, గౌడ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీది అహంకారం మాది సంస్కారం:మాజీ డిప్యూటీ సీఎం విమర్శనాస్త్రాలు

**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ఫిబ్రవరి 9** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి సంధ్యారాణికి ఉందా అని ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక. రాజన్నదొర ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడిన వారందరని ఎక్కడ ఉంచాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలిసినని అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ హామీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ గాని,ఒక సంక్షేమ పథకం గాని ప్రజలకు ఇవ్వకపోవడంతో ఇలాంటి ప్రజా సమస్యపై ప్రభుత్వాన్ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడగడం తప్పా అని అన్నారు.మంత్రి సంధ్యారాణి తన స్థాయిని మర్చిపోయి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.ఆమె అహంకారం నోటి దురుసు తగ్గించుకుంటే మంచిదని అన్నారు.రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నా అవన్నీ పట్టించుకోకుండా,ప్రజల దృష్టిని మళ్లించేలా జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం ఇదేనా నీ స్థాయి అని అన్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతుందని ఇప్పటికీ 1 లక్ష 45వేల కోట్లు అప్పు తీసుకోవడం జరిగిందని అన్నారు. జగన్ బటన్ నొక్కి ప్రజలకు డబ్బులు



పంచితే శ్రీలంక,వెనిజులా ఆంధ్రప్రదేశ్ అవుతుందని చంద్రబాబు నాయుడు అనలేదా అని అన్నారు.కానీ మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్ని లక్షల కోట్లు అప్పు తెచ్చి ప్రజలకు ఒక రూపాయి అయినా పంచారా అని అన్నారు.సూపర్ సిక్స్ హామీలైన తల్లికి వందనం, నిరుద్యోగ భృతి,అన్నదాత సుఖీభవ, మహిళలకు నెలకి 1500 రూపాయలు మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వాగ్దానాలని తుంగలో తొక్కారని అన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ర్యాంకులు తగ్గించి ఆయన్ను కించపరిచేలా టిడిపి నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. సాలూరు నియోజకవర్గంలో అనేక రకాలైన సమస్యలు ఉన్నా అవన్నీ పట్టించుకోకుండా జగన్ ను విమర్శించే స్థాయి నీదా అని అన్నారు. ఎన్నికల్లో కుడుమూరు భూములు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారని, ఈ సమస్యపై గిరిజనులు అడిగితే కనీసం పట్టించుకోలేదని అన్నారు. కోటియ గ్రామాల్లో ఒరిస్సా పోలీసులు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి పైలెట్ వాటర్ స్కీమ్ సామాన్లు పట్టుకెళ్తే కనీసం స్పందించుకోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారులి. జీవో నెంబర్ 3 కు వ్యతిరేకంగా జగ్గుదరవలసలో 300 రోజులు గిరిజనులు ధర్నాలు చేస్తే వారికి సంఘీభావం తెలిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్య పరిష్కరిస్తామని చెప్పి ఇప్పుడు అధికారంలో కి వచ్చిన తర్వాత ఈ సమస్యలపై పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. నేను 18 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను గాని లోకేష్ ను గాని,పవన్ కళ్యాణ్ గాని హామీలపై ప్రశ్నించానే తప్పా వ్యక్తిగతంగా వారిని విమర్శించలేదని ఇదే నా సంస్కారం అని అన్నారు. అనవసరంగా మా నాయకుడి పై బురద జల్లి మాట్లాడితే రానున్న రోజుల్లో దీని పర్యవసానం వేరేలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు గిరి రఘు, గొర్లె.వెంకటరమణ,సింగారపు ఈశ్వరరావు,వైసిపి నాయకులు గిరి చిన్ని, కస్తూరి రామకృష్ణ,శివ,బాలాజీ,రవి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బంగారు నంది అవార్డు అందుకున్న కోడూరు సాయి శ్రీనివాసరావు



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు, ఫిబ్రవరి 9** గత 3 దశాబ్దాలు గా విద్యా రంగం లో విశిష్టమైన సేవలు అందించిన డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు కు తెలంగాణ సాంస్కృత సంస్థ " తెలుగు కళారత్నాలు సేవా సంస్థ వారు హైదరాబాద్ త్యాగ రాజ భవన్ లో తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి జె. జగదీశ్వరావు చేతులు మీదుగా జాతీయ బంగారు నంది అవార్డు తో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమం లో తెలుగు కళరత్నాలు సేవా సంస్థ సీఈఓ బొమ్మడా నరసింగరావు, తెలంగాణ సంస్కృత సంస్థ డైరక్టర్ దానసి ఉషారాణి విద్యావేత్తలు, కళా కారులు పాల్గొన్నారు.జాతీయ బంగారు నంది అందుకున్న డాక్టర్ కోడూరు సాయి శ్రీని వాసరావు డిప్యూటీ డియోఓ శ్రీ రాజ్ కుమార్, ప్రాణదాత అధ్యక్షులు వైద్యులు వాడాడ గణేశ్వరావు,ఆరిశెట్టి మోహన్ రావు, మొయిదా కృష్ణ నగర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## డా బాబాసాహెబ్ అంబేడ్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డుకు ఎంపిక ఝాడే. అనిల్ కుమార్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 09** : కొమురంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ మండలం నుంచి పారిగామ్ గ్రామానికి చెందినఝాడే అనిల్ కుమార్ రాజ్యాంగ అవగాహన వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డుకు ఎంపికైనట్లు అఖిల భారత గురు రవిదాస్ సమతా పరిషత్ ప్రకటిం చింది. ఈనెల 12ఫిబ్రవరి 2025ఆ దిలాబాద్ లో గురు రవిదాస్ జయంతి సందర్భంగా అవార్డులను అందజేయూనట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మధు బావల్కర్ తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి,కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు, సామాజిక కార్యక్రమాలు చేస్తూ, ప్రజలల్లో చైతన్యం తీసుకువచ్చేదుకు కృషి చేస్తున్నందుకు అవార్డు ఇస్తున్నట్లు చెప్పారు. ఆ సంస్థకు, రాష్ట్రీయ అధ్యక్షులు ఆయు మధు బవల్ కర్ కు ప్రత్యేక ధన్యవాదలుతెలిపారు.

## సాలూరులో బిజెపి నాయకుల విజయోత్సవ సంబరాలు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 9** సాలూరు టౌన్ బోసు బొమ్మ సెంటర్ వద్ద సాలూరు బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. న్యూఢిల్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన తరుణం లో ఆప్ అవినీతి వలన ఓడినట్టు పేర్కొన్నారు. సాధించిన గెలుపు స్వీట్లు పంచారు.పట్టణ నాయకులు జై బిజెపి జై మోది అని సంబరాలు చేసుకున్నారు.సాలూరు బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లె భానోజీరావు, సాలూరు బీజేపీ పట్టణ అధ్యక్షులు వానపల్లి మురళీకృష్ణ, సాలూరు పట్టణ బీజేపీ నాయకులు పేర్ల విశ్వేశ్వర రావు, సాలూరు మండల అధ్యక్షులు బోలే జనార్ధన రావు,లక్ష్మణ రావు,హేమా నాయక్, వాడ రాజు,పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

### మహానాడు రోడ్డు పేరును యథాయథంగా కొనసాగించాలని నిర్ణయం

**అమరావతి,ఫిబ్రవరి 9 :**మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## నవోదయ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గుర్రంపోడు ఫిబ్రవరి 9** :గుర్రంపోడులో ఆదివారం నవోదయ ఉన్నత పాఠశాల- 2004-05 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి తమ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నేడు ఉన్నత చదువులు చేసుకుని వ్యాపార వాణిజ్య సాఫ్ట్వేర్ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. ఉపాధ్యాయులు తమ తో వ్యవహరించిన సందర్భాలను సంఘట నలను జ్ఞాపకం తెచ్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో నవోదయ హై స్కూల్ కరెస్పాండెంట్ వద్ది రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పన్నాల గోపా ల్, మల్లికార్జున్ , వలిశెట్టి సత్యం, రావుల వెంకటనారాయణ, జ్యోతి, ఉమాదేవి, నేహా, స్వప్న, ఆనంద్, రాజారెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ జహంగీర్ పూర్వ విద్యార్థులు నారాయణ, రవి, శ్రీధర్, బలరాం, కోటిలింగారెడ్డి, సుధాకర్ రెడ్డి , పుష్ప, కళమ్మ, సంగీత , రాధా షమీం తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టబద్ధులు ప్రత్యేక సమావేశం



**నారాయణఖేడ్ : ఫిబ్రవరి 9,** :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్ట ణంలో ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం నాయ కులు ఓం ప్రకాష్, శ్రీనివాస్, సతీష్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిచినవారు నారాయణఖేడ్ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కర్ణాటక,మహారాష్ట్ర తెలంగాణ మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న నారాయణఖేడ్ ప్రాంతం అభివృద్ధికి ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యేవారు కృషి చేయాలన్నారు. స్థానికంగా ఉన్న నిరుద్యోగం తొలగించే విధంగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఈ మేరకు త్వరలో పట్టభద్రుల సంఘం కార్యవర్గం ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని పట్టబద్రులు, యువకులు పాల్గొన్నారు.

## టోల్ గేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి సిపిఐ రాస్తా రోకో లో ధనుంజయ నాయుడు వ్యాఖ్య

**సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల : ఫిబ్రవరి 9, :** అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్న చిల్లెపల్లి టోల్గేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు వాహనదారుల పట్ల టోల్గేటు యాజమాన్య దోపిడీ విధానాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిల్లేపల్లి మూసిపైన జరిగిన రాస్తారోకోను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.గత టోల్ గేటు నిర్వాహకులు 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను లోకల్ గా పరిగణనలోకి తీసుకొని వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని కానీ ఇప్పుడు టోల్గేట్ వారు లోకల్ వారికి కూడా 110 రూపాయలు టోల్ ఫీజు వసూలు చేస్తున్నారని, అందుకని జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని అన్ని పార్టీల నాయకులను పాత్రికేయులను పిలిపించి, వారి సమక్షంలో చర్చలు జరి పి లోకల్ వారికి ఉచిత ప్ర యాణ సౌకర్యం కల్పించి, వాహనదారులకు ఊరట కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక ప్రజ లకు అనుకూలంగా టోల్గే ట్ యాజమాన్యం వారు స్పందించకుంటే సిపిఐ తో పాటు మిగతా ప్రజా సంఘాలను, సామాజిక సంఘాలను స్వచ్ఛంద సేవా సంస్థలు కలుపుకొని నిరాహార దీక్షలు చేపడతామని, 48 గంటల్లోగా యాజమాన్యం వారు తమ వైఖరి తెలియజెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదల కుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పు డు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజ్రీవాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు.

# దేశ ఆర్థిక ప్రగతిలో సింగరేణి పాత్ర కీలకం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ తొలి సమావేశం నిర్వహించిన చైర్మన్ వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్ ఫిబ్రవ రి09:** ఆదివారం హైదరాబాద్ లోని అసెంబ్లీ లో ప్రభుత్వ సంస్థల కమిటీ తొలి సమావేశం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్వ హించారు. ఈ సమావేశానికి ఎనర్జీ ప్రిన్సిపుల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్ , తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి,అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు,కమిటీ సభ్యులు మక్కాన్ సింగ్ ఠాగూర్, సంజీవ రెడ్డి, తాత మధు,మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండి, తోట లక్ష్మీ కాంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సింగరేణి దేశ,రాష్ట్ర ప్రగతిలో కీలకం అని పేర్కొన్నారు.సింగరేణి లాభాల బాటలో పయనిస్తూ అత్యధిక లాభాలను నమోదు చేయటం శు భపరిణామం అని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ.4,701 కోట్లు కాగా ఇందులో రూ.2,412 కోట్లలో 33 శాతం కింద రూ.796 కోట్లను కార్మికులకు పంచడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు.సింగరేణి ప్రాంతాల్లో అభివృద్ధి కోసం డీ.ఎం.ఎఫ్.టీ నిధులను, సి.ఎస్.ఆర్ నిధులను ప్రణాళిక బద్దంగా వాడుకోవాలని చెప్పారు.

అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ బోర్డు ను పెట్టాలని కోరారు.అలాగే మెడికల్ బోర్డు లో ఉన్న ఖాళీలను నింపాలని కోరారు. అతి త్వరలో సింగరేణి ఏరియాలో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సందర్శించడం జరుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం కమిటీ తొలి సమావేశానికి ముందు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ అయిన వీర్లపల్లి శంకర్ గారు అసెంబ్లీ లో తమ కార్యాలయం ను ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎనర్జీ ప్రిన్సిపుల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్ , తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి,అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు ,అసెంబ్లీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పలు ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థుల పోషకులతో ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతిపై సమావేశాలు నిర్వహిస్తున్నారు



**తేదీ, ఫిబ్రవరి 09, 2025, నిర్మల్:**-జిల్లాలోని పలు ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థుల పోషకులతో ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతిపై సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతిపై వివరాలను ఉపాధ్యాయులు పోషకులకు అందిస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో పిఎం శ్రీ సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల పోశకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి వివరాలు పోషకులకు తెలియజేశారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను పాటిస్తూ చక్కగా చదువుకుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగీత, ఇతర ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ,బీసీ కుల గణన తో సమ న్యాయం సాధ్యం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**నందిగామ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన అసెంబ్లీ లో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే, నీలం మధు ముదిరాజ్ ,తదితరులు**



**షాద్ నగర్ ఫిబ్రవరి09:** ఆదివారం నందిగామ మండలం కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ,బిసి కుల గణన అసెంబ్లీ లో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.బీసీల దశాబ్దాల పోరాటం తో బీసీ కుల గణన , మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షణీయం అని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కుల గణన పై ఇచ్చిన హామీని తెలంగాణ లోని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం,విద్య ఉపాధి కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీ కుల గణన చేయడం చారిత్రాత్మకం అని అన్నారు.నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహిస్తే.. కేసీఆర్,ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు సర్వేలో పాల్గొనకుండా వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు. వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దేశంలోనే తొలుత ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. తీర్పు వెలువడిన ఆరు నెల ల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించింది అని తెలి పారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్యామ్ సుందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,అధ్యక్షుడు నర్సింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,రాం రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అందే మోహన్,హరినాథ్ రెడ్డి, కృష్ణా రెడ్డి,శేఖర్, శ్రీకాంత్ గౌడ్,యాదయ్య,రాములు, చెన్నయ్య,జగన్, తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ యాక్టర్ శ్రీదేవి సినిమా థియేటర్లో సందడి

**నారాయణపేట్ / రిపోర్టర్ ఫిబ్రవరి: 09 :**నిన్న రాత్రి నారాయణ పేట లోని మహేశ్వరి థియేటర్లో చైల్డ్ యాక్టర్ శ్రీదేవి తన కుటుంబంతో కలిసి తండేల్ సినిమాకి వచ్చారు. తనని చూడగానే ప్రేక్షకులు చాలా ఆనందంతో తనతో ఫొటోస్, సెల్ఫీలు దిగడానికి ఆరాటపడుతూ గుమిగూడారు.తను మాట్లా డుతూ నేను పుట్టి పెరిగిన తన ఉర్లో తను నటించిన సినిమా చూడటం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు, ఈ సినిమాలో తన పాత్ర చిన్నదేనని అయినా మీరు చూయించే ఈ అభిమానాన్ని మర్చిపోలేను అని అన్నారు. అలాగే బింబిసార సినిమాలో నటించినప్పటి నుండి తనపై ప్రజలు చూయించిన అభిమానాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను అని గుర్తుచేశారు.తను ఇప్పటి వరకు పున్నాగ, పౌర్ణమి ,కళ్యాణ వైభోగం, జగదాత్రి ,త్రినైని,చిన్ని ఇలా 30కి పైగా సీరియల్స్, అలాగే 25కి పైగా సినిమాలో నటించిన విషయం తెలిసిందే,

# హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

**సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య**



**షాద్ నగర్ ఫిబ్రవరి09:**ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గారెంటీలని హామీ ఇచ్చింది హామీని నెరవేర్చడంలో విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాల మాకుల జంగయ్య గారు విమర్శించారు ఈ సందర్భంగా కొందుర్గు మండలం మహాదేవపూర్ కొందుర్గు మండల కార్య దర్శి భాగాల నరసింహ అధ్యక్షతన జరిగిన 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉత్సవాలకు ముఖ్య అతిథిగాహాజరై జెండా ఆవిష్కరణ చేసి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6గారంటీలని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది కానీ హామీలు నెరవేర్చడంలో వెనుకంజలో ఉందని ఆయన అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసింది అప్పుకు వడ్డీలు కడుతున్నాం అందుకే పథకాలు అమలు పరచడంలో కొంత తచారమవుతుందని చెప్తున్నారు కానీ ఎన్నికల ముందు అప్పు చేసిన సంగతి కాంగ్రెస్ వాళ్లకు తెలవదా అని ఆయన మండిపడ్డారు ఎవరు అప్పు చేసిన అది ప్రజల మీద పన్నుల రూపంలో వసూలు చేసే కడుతున్నారు 6 గ్యారెంటీలను కూడా ప్రజల సొమ్ముతో అమలు పరచాలి కానీ అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆ మూలంగా ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేకత ప్రారంభమైందని ఆయన తెలియజేశారు

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని దానికి కార్యకర్తలు సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటాల మూలంగానే మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి పథకం సమాచార హక్కు చట్టం పవన నిర్మాణ కార్మిక చట్టం అసైన్మెంట్ చట్టం అడవి హక్కుల చట్టంఇలాంటి ఎన్నో చట్టాలను భారత కమ్యూనిస్టు పోరాటాల వల్లవచ్చాయి అని ఆయన తెలిపారు.స్వసంత్రం ముందు స్వతంత్రం తర్వాత అనేక రకమైన ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిన జండా ఏదైనా ఉందంటే అది ఎర్రజెండా తప్ప ఇంకోటి కాదు అని ఆయన కొనియాడారు ఇలాంటి పార్టీలో మనమందరం ఉండడం చాలా గర్వకారమని అన్నారు బిజెపి ప్రభుత్వం హిందుత్వం పేర పేదల ఐకం కాకుండా చేస్తుందని విమర్శించారు వన్ నేషన్ వన్ వోట్ అని అంటుంది బిజెపి. భారతదేశంలో విభిన్న కులాలు విభిన్న మతాలు వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు కలిస్తేనే భారతదేశమని అది బీజేపీ వాళ్లు గుర్తెరిగితే మంచిదని అన్నారు

భారతదేశంలో ఎర్రజెండా పుట్టి 100 సంవత్సరాలు అవుతుంది అని ఈ వంద సంవత్సరాలు కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని భారత్ గడ్డపై ఎర్రజెండాను నిలవడమనేది జరిగింది భవిష్యత్ తరాలకు చరిత్ర చెప్పాల్సిన అవసరం ఉంది దాని కోసం ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త ఒక సైనికులు లాకా పనిచేయాలని పేదల సమస్యలపై నిత్యం పోరాటాలు చేసి సమస్యల పరిష్కారం కోసం నిత్య ఉద్యమాలు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధుల జంగయ్య సిపిఐ సీనియర్ నాయకులు టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడారు జిల్లేడు చౌదరిగుడా మండల కార్యదర్శి జి వెంకటేష్ ఎం కృష్ణ స్థానిక నాయకులు వెంకటయ్య జంగయ్య కిష్టయ్య రేణమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా శివయ్య గ్రామ పూజ

**ఉట్కూర్ రిపోర్టర్ ఫిబ్రవరి: 09 :**

ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో గురుస్వాములు, శివస్వాముల అద్వర్యం లో మహా గ్రామ పడి పూజలో గ్రామస్థులు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహిం చారు. శివ య్యకు మొదటగా కృష్ణమ్మ గంగా ను ఊరేగి నంపుగా తీసుకొచ్చి శివయ్యకు అభిషేకం నిర్వ హించారు.ఆ తర్వాత కొన్ని జంటలు యాగం, లో పాల్గొన్నారు.తదంతరం మహాపూజ నిర్వహించరు.శివ స్వాములు గ్రామంలో అందరూ బాగుండాలి.పడిపంటలతో శుభిక్షంగా ఉండాలని శివ స్వాములు గ్రామ ప్రజలకు ఆశీర్వ చనాలు ఇచ్చరూ.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,యువకులు,అదపడుచులు పాల్గొని పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ

**శివనామ స్మరణతో మారుమ్రోగిన రంగంపల్లి గ్రామం**

**రుద్ర నమక చమకాలతో శివునికి అభిషేకం నిర్వహించిన గురుస్వామికమ్మరిభూపాలాచారి**




**షాద్ నగర్ ఫిబ్రవరి09:** ఆదివారం రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలంలోని రంగంపల్లి గ్రామంలో శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్యక్రమం గురుస్వామి శ్రీ శ్రీ శ్రీ కమ్మరిభూపాలాచారి కరకమలములతో అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామం శివనామ స్మరణ తో మారుమ్రోగిందిఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ శివారాదన పంచాక్షరీ నామ పటన వల్ల మనిషిలో దివ్యత్వం వస్తుందని శివదీక్షలు అందుకు ఉపకరిస్తాయని అన్నారుశి వస్వాముల కు నియమాలను బోధించి ప్రతి ఒక్కరు ఆచరించాలని సూచించార ు.కా ర్యక్ర మంలో శివస్వాములు మహిళలు గురుస్వాములు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకులు క్రీడారంగంలో రాణించాలి



**ఉట్కూర్ మండల పిబ్రవరి:09 :**ఊట్కూరు మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన కొత్తపల్లి ప్రీమియర్ లీగ్‌సీజన్ 2 మ్యాచ్ ఈరోజు ప్రారంభించడం జ రిగినది. ఈ కార్యక్రమానికి గ్రామ యువ నా యకులు,ఆర్.నరసింహ వై.బలరాం హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్య క్రమం లో మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసికంగా ఎంతో ఉత్సహాన్ని ఇస్తా యన్నారు.ప్రతి ఒక్కరు క్రీడలు ఆడటం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలి. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన క్రీడాభిమానులను టోర్నమెంట్ నిర్వాహకులు కె.శ్రీకాంత్,వి.నరసింహ ఆర్.వెంకటేష్ .వి. రవికుమార్ ఆర్.రామాంజ. .ముష్టి పెద్దరాజు వై.ప్రదీప్ అభినందించారు

## మహబూబ్ నగర్ జిల్లా ను పండుగ సాయన్న జిల్లాగా పేరు మార్చాలి బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



**షాద్ నగర్ ఫిబ్రవరి09:** ఆదివారం ఎలకట్ట గ్రామంలో పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పసుపుల ప్రశాంత్ ముది రాజ్ మాట్లాడుతూ పండుగ పేదల కోసం కడుపు నింపడం అగ్రవర్ణాలపై పోరాటం చేశాడని కావున మహబూబ్ నగర్ జిల్లా ను పండుగ సాయన్న జిల్లాగా పేరు మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని వారు అన్నారు. కార్యక్రమంలో నీలం మధు గురించి ప్రస్తావిస్తూ బీఎస్పీ నుండి ఒకసారి వీర్లపల్లి శంకర్ పోటీ చేస్తే సెకండ్ టైం ఆయన ఎమ్మెల్యేగా గెలిచాడని అలాగే మధు అన్న కూడా కచ్చితంగా అసెంబ్లీ కి వెళతాడని నేను బీఎస్పీ నుండి పోటీ చేసినందుకు అదృష్టంగా భావి స్తున్నాను అని అన్నారు. పండుగ సాయన్న ఆరోజు అగ్రవర్ణాల దగ్గర గుంజుకొని పేదలకు పెట్టాడని జ్యోతిరావు పూలే సావిత్రి పూలే పూర్తిగా చదువుకు దూరమైన కింది వర్గాలకు చదువు చెప్పారని మనం కూడా వాళ్ళను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని వారు అన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దుజిల్లా ఎస్పీ: యోగేష్ గౌతమ్ ఐపియస్



**నారాయణపేట :**మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసా లకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపా రాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి అని నిత్యవసర సరుకులు, గృహొపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు.అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపికె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఈ రోజు తనిఖీల్లో భాగంగా కుబీర్ మండలం సిరపెల్లి గ్రామ శివరంలో గలా చెకపోస్ట్ వద్ద తనిఖీ చేయగా



**తేదీ, ఫిబ్రవరి 09, 2025**

**ఆదివారం రోజున నిర్మల్** :జిల్లా కుబీర్ మండలంలోని సిరపెల్లి గ్రామ శివరంలో గలా చెకపోస్ట్ వద్ద ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఈ రోజు తనిఖీల్లో భాగంగా కుబీర్ మండలం సిరపెల్లి గ్రామ శివరంలో గలా చెకపోస్ట్ వద్ద తనిఖీ చేయగా ఎలాంటి పత్రాలు లేకుండా డబ్బులు 153000 రూపాయలు హిమాయత్ నగర్ నుంచి బైంసా తీసుకెళు ్తుండగా కుబీర్ రవీందర్ మరియు పోలీస్ సిబ్బంది పట్టుకోవడం జరిగింది. అట్టి వ్యక్తి పేరు గాయక్వాడ శంకర్ గణపతి 28 నివాసం హిమాయత్ నగర్.

# మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్ కుటుంబానికి పరమార్శ

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**

**కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్**

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గూగులోత్ వీరు నాయక్**



**కురవి :**మహ బూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామం కాకులబోడు కిమా తండా కి చెందిన మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూ క్య లక్ష్మి ఇటీవల మరణించగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పార్థి స్తూ పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతిని తెలిపారు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,కేసముద్రం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,ఈ కార్యక్రమంలో వీరి వెంట రమణ,ఇస్లావత్,ఎర్రం శెట్టి అశోక్,నవీన్,రాజు తదితరులు ఉన్నారు..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిమ్న వర్గాల ఆత్మగౌరవం మందకృష్ణ



:-తొర్రూరు : నిన్న వర్గాల ఆత్మగౌరవ పతాక మందకృష్ణ మాదిగ అని ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యలు అన్నారు.పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను ఆదివారం హైదరాబాదులో తొర్రూరు డివిజన్ ఎంఈఎఫ్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సోమవారం ఐలయ్య, బుచ్చయ్య మాట్లాడుతూ...
దళిత, నిమ్న వర్గాల హక్కులకై నినదిస్తున్న గొప్ప పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ అని, సాంఘిక సమానత్వమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నాడని తెలిపారు. ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు విభజించాలని, దళితుల్లో అత్యంత వెనుకబడిన కులాలకు న్యాయం జరగాలని లక్ష్యంతో 1994లో ఎంఆర్ పీఎస్ ను స్థాపించాడన్నారు. 30 ఏళ్ల మందకృష్ణ ఉద్యమ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న మందకృష్ణ ను గుర్తించికేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేయడం గర్వ కారణమని తెలిపారు.కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు కుంట కొమ్ము బిక్షపతి, తాటికాయల సురేందర్, నెమ్మది రాంబాబు, శంకర్, గుండాల రంజిత్, ఎర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బిడ్డలకు అండగా నిలవాలి



తొర్రూరు :అనాథ బిడ్డల అభ్యున్నతికి సమాజం అండగా నిలవాలని బాలవికాస ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ కోరారు. జన వికాస ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం అనాథ పిల్లలకు దాతల సహకారంతో నిత్యవసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా లతా ప్రతాప్ మాట్లాడుతూ.అనాథ బిడ్డలకు ఆపన్న హస్తం అందించాలని, వారు సమాజంలో గౌరవంగా బ్రతికేలా చేయూత అందించాలన్నారు. వారి సంక్షేమం, విద్యాభ్యాసం, అభ్యున్నతికి దాతలు సహకారం అందించాలని కోరారు. తొర్రూరు డివిజన్ లోని 25 మంది అనాథ బిడ్డలను గుర్తించి వారి యోగక్షేమాల బాధ్యతను బాలవికాస నిర్వహిస్తుందన్నారు. తల్లిదండ్రులు లేకున్నా వారికి అండగా సమాజం ఉందని గుర్తు చేయడం కోసమే పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. జన వికాస, బాలవికాస ల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు.దాతలు ఎన్నమనేని శ్రీనివాసరావు, మాధవి, వెంకటేశ్వర్లు నిత్యవసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధులు వై. రమ, ఎం. రమ, శైలజ, శోభ సరిత సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ప్రకాష్ కు అండగా డాక్టర్ వివేక్




**విద్యార్థి ఉద్యమ నేత సూర్యా ప్రకాష్ కు జరిగిన అన్యాయంపై ఈనెల 12 న సంచలన**

:-మహబూబాబాద్ :గత రెండు రోజుల క్రితం ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో సూర్య ప్రకాష్ కు జరిగిన అవమానం పై, క్రియాశీలకంగా పాత్ర పోషించి ఎస్ఎఫ్ఐ సంఘాన్ని బలోపేతం చేసిన గుగులోతు సూర్య ప్రకాష్ కు జరిగిన అన్యాయం పై డాక్టర్ వివేక్ అండగా నిలవనున్నారు!ఎన్ని బెదిరింపులు చేసిన భయపడకూడదని నువ్వు చేసే న్యాయ పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానని - అధైర్య పడాల్సిన అవసరం అస్సలు లేదని నీ వెనుక నేను వెన్నెముక వున్నానని ధైర్యం చెప్పారు. మానుకోటలో సూర్య ప్రకాష్ కు జరిగిన అన్యాయం పై అనేక మంది పాత ఎస్ఎఫ్ఐ నేతలు డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వైభవంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరాలయంలో మహా కుంభాభిషేకం

కాళేశ్వరం :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో మహాఘట్టం మహాకుంభాభిషేకం ఆదివారం వైభవంగా జరిగింది. తుని తపోవన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా ఈ మహాకుంభాభిషేకం పూజలు ఘనంగా జరిగాయి. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలు, రాజగోపురం కలశాల సంప్రోక్షణ పూజలు, మహా కుంభాభిషేక పూజలు నిర్వహించారు.ఈ మహా కుంభాభిషేక వేడుకలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్,



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపం వద్ద పీఠాధిపతికి స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు.తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి అనుగ్రహభాషణం అందించారు. కాళేశ్వరం ముక్తి క్షేత్రంగా ప్రసిద్ధి పొందిందని.. భక్తులందరికీ స్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ మహాఘట్టం మహా కుంభాభిషేకాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక సందర్భంలో స్వామివారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు.రాజగోపురాలకు సంప్రోక్షణ పూజలు, కుంభాభిషేకం కన్నులపండువగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించి పలు ఫొటోలను మంత్రి కొండా సురేఖ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి నేడు మహాకుంభాభిషేకం జరగగా.. సద్గురు సచ్చిదానంద సరస్వతి పర్యవేక్షణలో ఉ.10:42 సుముహూర్తంలో కుంభాభిషేక మహోత్సవం ప్రారంభమైందని మంత్రి తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**-సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్**
**-ఫెడరేషన్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి**
**-సంఘానికి సభ్యత్వమే కీలకం**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. ఆదివారం నిజామాబాద్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ రాను రాను జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో జర్నలిస్టులంతా కలిసిరావాలని, సభ్యత్వ నమోదు ద్వారా సంఘాన్ని బలోపేతం చేసిఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.
అడ్ హాక్ కమిటీ ఎన్నికతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నిజామాబాద్ జిల్లా అడ్ హాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కన్వీనర్ గా కుంచం శ్రీనివాస్(ప్రజా జాగృతి), కో-కన్వీనర్లుగా పానుగంటి శ్రీనివాస్(జన ప్రజా వాణి),రామచంద్రారెడ్డి(సాక్షి),కోరిరాకేష్ (ఆంధ్రజ్యోతి), రాజేందర్(నమస్తే తెలంగాణ),లక్ష్మణ్, అనిత (నవ తెలంగాణ), పరమేశ్వర్(ప్రజాదర్బార్),శ్రీకాంత్(ఆదాబ్ హైదరాబాద్), రాజేందర్ పటేల్, టి. రాజేష్ తదితరులు ఎన్నికయ్యారు. అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను జరపాలని సమావేశం తీర్మానించింది.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతే విజయాలే

**డైరెక్టర్ ఆఫ్ టెక్నాలజీ ప్రోడక్ట్ మేనేజ్మెంట్ ఎట్ వెలాసిటీ క్లినికల్ రీసెర్చ్ యూఎస్ఏ ఎంఎస్.శ్వేత**



భద్రాద్రి కొత్తగూడెం :పోటీ ప్రపంచంలో ఉన్నంత శిఖరాలకు ఎదగాలంటే విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలని డైరెక్టర్ ఆఫ్ టెక్నాలజీ ప్రోడక్ట్ మేనేజ్మెంట్ ఎట్ వెలాసిటీ క్లినికల్ రీసెర్చ్ యూఎస్ఏ ఎంఎస్.శ్వేత అన్నారు. స్థానిక సింగరేణి



మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆదివారం "రైజ్ అండ్ షైన్ అన్లీషింగ్ ది పవర్ విత్ ఇన్" అంశం మీద సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్వేత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతులు విద్యార్థులు తమలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తెరిగి వాటిని మెరుగుపరుచుకుంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప చేసుకుంటూ ఉండాలని సూచించారు. విద్యార్థినులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు సాగే క్రమంలో మానసిక స్థైర్యాన్ని పెంపొందింప చేసుకుంటూ లక్ష్య సాధనలో అవరోధాలను అధిగమిస్తూ విలువలతో కూడిన ఆశయాలను నాయకత్వ లక్షణాలను కలిగి సాంకేతిక నైపుణ్యాల వృద్ధితో నియమ బద్ధ ప్రణాళికతో వ్యవహరిస్తే ఎంచుకున్న రంగంలో విజయాల బాటన పయనించవచ్చని తమ స్వీయ అనుభవాన్ని జోడించి వివరించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీజీ.శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి విద్యాసంస్థల్లో విద్యాభ్యాసాన్ని గావించి గురువుల ప్రోత్సాహంతో వ్యక్తిగత నిబద్ధతతో అతి చిన్న వయసులోనే నేడు అంతర్జాతీయ స్థాయిలో టాప్ 50 బిజినెస్ లీడర్స్ లో ఒకరిగా నిలిచిన శ్వేతా తమ విద్యాసంస్థల పూర్వ విద్యార్థిని అవటం సింగరేణి సంస్థకే ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ శ్వేతా లాంటి స్ఫూర్తి దాయకమైన వ్యక్తుల గురించి తెలుసుకుంటూ ప్రేరణ పొంది ఉన్నత స్థానాల్లో నిలవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా ఏ స్థితిలో నైనా ఫలితం ఏదైనా సానుకూల దృక్పథం కలిగి ముందుకు సాగుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమినార్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి. శైలజ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే డా. మురళీ నాయక్

**కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం**
**ఎస్సారెస్పీ నీళ్లను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
**ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కెనాల్ లో ఉన్న మట్టిని తొలగిస్తున్నారు**
**తీగరాజుపల్లి నుంచి వచ్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు అందే సాగునీరు 40 కెనాల్ కాలువలను సందర్శించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్**
**ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే రేవంత్ సర్కార్ ధ్యేయం అని ఎమ్మెల్యేడా భూక్యా మురళి నాయక్ అన్నారు**



వరంగల్ :వరంగల్ జిల్లా తీగరాజుపల్లి నుంచి వచ్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు అందే సాగునీరు 40 కెనాల్ కాల్వ ద్వారా మహబూబాబాద్ జిల్లాకి రావాల్సిన నీరు కెనాల్ కాలువల ద్వారా రావల్సిన నీరు మట్టితో నిండి ఉండడంతో నీరు రాక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దానికి స్పందించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ గారి వెంట మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కేసముద్రం, నెల్లికుదురు మండలల నాయకులను,రైతులను వెంట పెట్టుకొని తీగరాజుపల్లి వద్ద ఉన్న కాకతీయ మైన్ కెనాల్ నీ పరిశించి అక్కడనుండి కెనాల్ వెళుతున్న మార్గం సీతారాంపురం,ఎలుగురు,గుండా వచ్చే కెనాల్ నీ పరిశీలించి తిమ్మాపూర్ వద్ద ఉన్న గేట్ వద్దకు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి సంఘటన స్థలాన్ని పిలిపించి గేట్ నీ లిఫ్ట్ చేపించి వట్టివాగుకు నీటిని విడుదల చెపించడం జరిగింది.అంతే కాకుండా నెల్లికుదూరు మండలంలోని దిగువ ప్రాంతాలలో ఉన్న పంట పొలాలకు నిరు చేరడం లేదని చెప్పడం తో అదే విధంగా నెక్కొండ మండలం గుడ్లకుంట గ్రామాల నుండి వచ్చే కెనాల్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కాలువలు నిండిపోయిన మట్టిని తన సొంత ఖర్చులతో రెండు కిలోమీటర్ల మేర ఉన్న కెనాల్ కాలువలో మట్టిని తీపిస్తానని రెండు రోజుల్లో ఆ నీరు దిగువన ఉన్న పంట పొలాలకు చేరేలా చూస్తానని తెలిపారు.రైతులకు నీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వాన్ని ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని అన్నారు.తెలంగాణ ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు,కాలువలని బిఆర్ఎస్ వాళ్లు వారి లబ్ధి కోసం వాడుకున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రతి ఒక్క సాగునీరు , త్రాగునీరు ప్రాజెక్టులు, కెనాల్ కాలువలు అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మించినవే.తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుందనీ అంతేకాకుండా పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మురళి నాయక్ రైతులకు భరోసా నిచ్చారు.

# కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే



సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి.కళ్ళు మసకబారటం వెనుక కారణాలుచూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు దయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. దయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. ంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి.కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలుకొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి.స్ట్రోక్ తోనూ కంటి చూపు మందగింపుఅందుకే ఎనిమిది గంటలు నిద్రపోవాలని వైద్యులు సూచిస్తారు. ఎవరికైనా స్ట్రోక్ వస్తే కూడా చూపు మసకబారుతుంది స్ట్రోక్ కంటికి రక్తాన్ని సరఫరా చేసే నరాలను దెబ్బతీస్తుంది దీనివల్ల చూపు మసకబారుతుంది ఈ సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదిస్తే మంచి ఫలితం ఉంటుంది.ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని ధృవీకరించలేదు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



**వేములవాడ :** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 24 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన కలెక్టర్

### రూ. రెండు లక్షల ఆర్థిక సాయం



**వేములవాడ :** తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ కు రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆర్థిక సాయం అంద జేశారు. నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ లలిత దంపతుల పాప బుధవారం ప్రమాదవశాత్తు మరణించగా, బాధిత కుటుంబానికి బుధవారం రాత్రి తక్షణ సహాయం కింద రూ. లక్ష అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూరూ. మరో లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

## భారత రాజ్యాంగ పుస్తకాల ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ మరియు మీడియా అకాడమీ మాజీ చైర్మన్



**వేములవాడ :** బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ఆది శ్రీనివాస్ మరియు ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా వేములవాడ పట్టణంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాజ్యాంగ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లాయాక్ పాషా, రఫిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా పిలుపు

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 :** ములుగు జిల్లాలోని రైతాంగ ఉద్యమాలను ముందుకు తీసుకపోవడం కోసం. రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరుగు మహాసభలలో ములుగు జిల్లాలోని రైతాంగ ప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ములుగు జిల్లా రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం పద్మ గారు హాజరవుతున్నారు అన్నారు. ములుగు జిల్లాలోని రైతుల అభివృద్ధి కొరకు రైతాంగ సమస్య లు సాగునీరు భూపట్టాలు గిట్టుబాటు ధర నాణ్యమైన విత్తనాల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేయాలని అన్నారు.

## 12 నుంచి గిరిజన, ఆదివాసీలకు శిక్షణ తరగతులు?

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి9 :** దేశ వ్యాప్తంగా గిరిజనులు, ఆదివాసీల చైత న్యం కోసం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వ హించేందుకు శ్రీకారం చుట్టిందని ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లింగంనాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ నేత రాహుల్‌గాంధీ పిలుపు మేరకు దేశంలో గిరిజన, ఆదివాసీల అభివృద్ధికి గత నెలలో నాగార్జునసా గర్‌లో వారంలో రోజుల పాటు ట్రైనర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ని సోమశిల పర్యాటక క్షేత్రంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గిరి జన, ఆదివాసీలకు శిక్షణా తరగతులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ట్రైనర్లుగా ఏఐసీసీ ఆదివా సి కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు బృం దం వ్యవహరించనున్నారని తెలిపారు. శిక్షణా త రగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావుతో పాటు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని పేర్కొన్నారు. ముగిం పు కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మం త్రి దామోదర రాజనర్సింహ హాజరవుతారన్నా రు. సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ కమిటీ జి ల్లా అధ్యక్షుడు, కొల్లాపూర్ మాజీ హన్మంతు నా యక్, జిల్లా ఇన్‌చార్జీలు లక్ష్మణ్‌నాయక్, కూరా కుల శ్రీనివాస్, అచ్చంపేట ఇన్‌చార్జి శ్రీనివాస్‌రా థోడ్, కల్వకుర్తి ఇన్‌చార్జి కృష్ణనాయక్, నారా యణపేట ఇన్‌చార్జి నర్సింగ్‌నాయక్, కొడంగల్ ఇన్‌చార్జి అనిల్‌నాయక్ పాల్గొన్నారు.

# 14 ఎకరాల చేరుకు తోట దగ్ధం

### రైతుకు దాదాపు రూ. 7 లక్షల నష్టం



**సంగారెడ్డి ఫిబ్రవరి 9 :**సంవత్సరం కాలంగా ఓ రైతు కష్టపడి 14ఎకరాలో పండించిన చెరుకు పంట చేతికి అందిన సమయంలో పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం జరిగింది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్యకు ఇదే మండలం ముద్దాయిపేట గ్రామ శివారులో 299,300,301 సర్వే నంబర్లలో 14 ఎకరాల స్వంత భూమిలో చెరకు పంటను సాగు చేశాడు. పంట కోతకు వచ్చిన లేబర్ కోరత కారణంగా ఆలస్య మైంది. సోమవారం పంటను కోయడానికి లేబర్ తో ఒప్పందం చేసుకుని ఎడుపాయల వనదుర్గ మాత దర్శనానికి వెళ్ళాడు.

ఇంతలో పంట మంటలకు తగిలిపోతున్న సమాచారం తెలుసుకుని జోగిపేట ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాడు. ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నాలు చేసిన మంటలు అదుపు కాలేదు. దీంతో రైతుకు దాదాపు 8 లక్షల నష్టం వాటిల్లిందని రైతు లింగయ్య వాపోయాడు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో సంబరాలు..

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చరిత్ర తిరగరాసింది**
**తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమే...**
**కరీంనగర్ కార్పొరేషన్ ఎలక్షన్ లో ఎంఐఎం డివిజన్లో కూడా బిజెపి జెండాను ఎగరేస్తాం...**
**బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి ముజీబ్..**



**కరీంనగర్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీట్లు పంపిణీ చేసి , టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూఢిల్లీ ఓటర్లు చారిత్రక మైన తీర్పునిచ్చారని , ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో క్రేజీ వాల్ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల చేతిలో చావు దెబ్బతిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో స్థాయికి పడిపోయిందని , దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇక చోటు లేదని , హర్యానా మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికల తో ఈ విషయం తెలిపోయిందన్నారు. పేదల బ్రతుకులు మారాలంటే బిజెపి రావాలని, ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం అండతోనే ఇది సాధ్యమని ఢిల్లీ ప్రజలు భావించారాన్నారు. బ్రహ్మాండమైన మెజార్టీతో బిజెపి ని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ఈ సందర్భంగా ధాన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వ మేనని , జరుగుతున్న పట్టబద్రుల ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమన్నారు .అదేవిధంగా రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో ముఖ్యం గా కరీంనగర్లో ఎంఐఎం ఉన్నచోట్ల బిజెపి జెండా ఎగురవేస్తామనీ దీమ వక్తం చేశారు. ప్రధానంగా ఢిల్లీలో మైనార్టీ ప్రజలు, మత పెద్దలు బిజెపికి పట్టం కట్టారాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల ఆయన మైనార్టీ ప్రజలు బిజెపి పార్టీని బలపరచడానికి సిద్ధంగా ఉన్నారనన్నారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బషీరుద్దీన్, తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సమయుల్లా ,ఉపాధ్యక్షులు ఫయాజ్, సయ్యద్, కార్యదర్శి సాబీర్,ఫహద్, ఫైజాన్, నాయకు లు రాంపాల్ సింగ్ ,అర్షద్ , శైజాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు.





**వేములవాడ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. తమ కోరిన కోరికలు నెరవేరాలని స్వామి వారికి ఎంతో ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించారు. ఉదయమే స్వామి వారికి ప్రధాన అర్చకులు నమలికొండ ఉమేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులుమహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజాము నుండే పవిత్రమైన ధర్మగుండంలో భక్తులు స్నాన ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కోడ క్యూలైన్ తో పాటుకల్యాణ కట్ట, ప్రసాదం కౌంటర్లలో భక్తుల రద్దీ కొనసాగింది. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## నూతన ఇసుక పాలసితో గిరిజన సొసైటీలకు అన్యాయం చేస్తే పోరాటమే

### ఇర్ప రాజు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు



**చర్ల, ఫిబ్రవరి9 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ద్వారా సింగిల్ టెండర్ విదనాన్ని తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతంలోని సహజ సంపద ఇసుకను అక్రమంగా తొలకపోవాలని చూస్తే ఆదివాసీలుగా చూస్తూ ఊరుకోమని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు ఇర్ప రాజు హెచ్చరించారు. షెడ్యూల్ భూభాగంలో గిరిజన చట్టాలను కాదని పేసా చట్టాన్ని వచించేవిదంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రభుత్వం పై పోరాటమేనని అన్నారు, ఎలాంటి ఉద్యమనికైనా వెనుకాడ బోమని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే గిరిజనుల అభివృద్ధినే కోరితే ఎప్పుడో తెచ్చిన పాత పాలసీని కాదని నూతన ఇసుక పాలసిలో లోడింగ్ రేటు 4500 ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు 500 రూపాయలు డంపింగ్ ఒక ఎకరానికి 80000 రూపాయలు కౌలు ఇవ్వాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.గతంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం సింగిల్ టెండర్ విదానం ద్వారా ఆదివాసీల కోట్ల సంపదను దోచుకున్నదని గుర్తు చేశారు ఇసుక అమ్మకాలలో ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు 650 రూపాయలకు అమ్మితే గిరిజన సొసైటీలకు కేవలం 220రూపాయలు మాత్రమే ఇచ్చి ఎక్కువ డబ్బులు దోచుకుంటున్నదే ప్రభుత్వమని గిరిజనుల సంపద దోచుకోవడానికే ప్రభుత్వం రైజింగ్ కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారని నింద వేసే కుట్రలు చేస్తున్నదని ప్రభుత్వం కుటిల కుట్రలు చేస్తే తిప్పికొడతామని నూతన పాలసిలో గిరిజన ఇసుక సొసైటీలకు అన్యాయం చేస్తే ప్రభుత్వం పై యుద్ధం ప్రకటిస్తామ ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు .

## పల్లెల్లో గుడుంబాను అరికట్టాలని కాసిందేవిపేట డైనమిక్ యూత్ అసోసియేషన్ నిరసన

### మద్యం మత్తులో చిత్తవుతున్న యువత. పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 :** ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామంలో విచ్చలవిడిగా గుడుంబాను అమ్మడంతో యువత మద్యానికి బానిసై చిన్న వయసులోనే ప్రాణాలను కోల్పోతున్నారు. యువకులు గ్రామంలో సారాయి చవకగా దొరకడం వలన గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో దీన్ని తీసుకోవడం జరుగుతుందనీ, దీనినీ తీసుకున్న ప్రజలు అనారోగ్యానికి గురవుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారనీ డైనమిక్ యూత్ అసోసియేషన్ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువకులు చిన్న వయసులోనే దీన్ని వ్యసనంగా మార్చుకొని ప్రాణాలు కోల్పోతున్నారనీ ,ఇప్పుడు గుడుంబా తయారీలో పటిక, చక్కెర, జీడిగింజలు ఇలాంటి కల్తీ అయినవి కలపడం వలన ప్రజలకు లివర్ డ్యామేజ్ నుంచి క్యాన్సర్ వరకు ప్రాణాంతరకరమైన వ్యాధులు వస్తున్నాయనీ గ్రామస్తుల బాగు కొరకు గుడుంబా అరికట్టాలని డైనమిక్ యూత్ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నది. దీనిని అరికట్టడానికి మా వంతు ప్రయత్నం మేము చేస్తున్నామనీ దీనిపై వెంటనే ఎక్సైజ్ అధికారులు స్పందించి గుడుంబా తయారీ స్థావరాలను గుర్తించి, అరికట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని యూత్ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డైనమిక్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జన్నె రాజు, ఉపాధ్యక్షులు కవ్వంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు కవ్వంపెల్లి అనిల్ కుమార్, యూత్ సభ్యులు కవ్వంపెల్లి రాజ్ కుమార్, ఎనగందుల శ్రీకాంత్, కొంపెల్లి ధర్మరక్షక్, కట్కూరు జైపాల్, కనకం రంజిత్, యాటల సురేష్, కవ్వంపెల్లి మధుకర్, కవ్వం పెల్లి శ్రీకాంత్, జన్నె శివాజీ, పెండెల రాజ్ కుమార్, జన్నె దినేష్, పురుషోత్తం వెంకటేష్, మోరె రాజేష్, కవ్వం పెల్లి కిరణ్ కుమార్, ఇనుముల శ్రీపాల్, పెండెల పార్థసారథి, కట్కూరి మజ్ను, ఇనుముల శ్యాంసుందర్, ఇనుముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ నెట్ ఇచ్చిన బీజేపీ నాయకులు

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 :** కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ మండలఅధ్యక్షురాలు మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల పానుగంటి విక్రమ్ వాలీబాల్ క్రీడాకారులకు బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత వాలిబాల్ క్రీడాకారులకు వాలిబాల్ నెట్ అందచేశారు ఈ సమావేశం లో మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం మహిళా మోర్చా అధ్యక్షురాలు పానుగంటి సంగీత యువ మోర్చా అధ్యక్షులు జనగాం ఆనంద్ యువమోర్చా నాయకులు తిప్పనపల్లి సతీష్ చిట్యాల రూపేష్ జనగాం శినేష్ క్రీడాకారులు పాల్గొన్నారు .



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బొంపల్లి వారి దోతీ ఫంక్షన్ లో ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ :** బొంపల్లి వారి దోతీ ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావురితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారి అన్నయ్య వదినమ్మ జగన్ - సృజని కుమారుడు రితిన్ జాయ్ యొక్క దోతి ఫంక్షన్ లో జహీరాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే మాణిక్ రావు గారు పాల్గొని రితిన్ జాయ్ ని, ప్రిషా జాయ్ ని,మార్టిన్ లూథర్ జాయ్ ని ఆశీర్వ దించెను.బొంపల్లి దోతీ ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు గారికి డైరక్టర్ ప్రకాష్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియ చేశారు.ఇట్టి కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ మోజేష్, శేకప్ప,రోహిత్,ప్రభాకర్,డైరక్టర్ ప్రకాష్,ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

### ఆక్సిజన్ జీమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్





**చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట లో నూతన ఆక్సిజన్ జిమ్ సెంటర్ ను ప్రారం భించిన మైనంపల్లి రోహిత్,ఈ కార్యక్రమనికిచేగుంట మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాజు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం కల్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు

**సిద్దిపేట//:** అనారోగ్య కారణం తో మృతి చెందిన రాజు గారి తండ్రి మల్లేశం గారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు

## లింగమయ్య విగ్రహాల వద్ద సిమెంటు బెంచీలు ఏర్పాటు చేసిన అయిత పరంజ్యోతి

**మెదక్ జిల్లా చేగుంట 09 :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీ లింగమయ్య విగ్రహం వద్ద ప్రముఖ సంఘ సేవకులు అయిత



పరంజ్యోతి కాలనీవాసుల కోరిక మేరకు రెండు సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు అయిత పరంజ్యోతి కి ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు, సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాముల, సిరిగోజి నరసింహులు, కర్న రాములు, సిరిగోజి స్టాలిన్ నర్సింలు, సిరిగోజి సత్యనారాయణ, సిరిగోజి రమేష్, సిరిగోజి దుర్గయ్య, సిరిగోజి రవి,, సోమ అనిల్, లుక్క సంతోష్, కళ్యాణ్, కర్నే సత్తెమ్మ, సిరిగోజి లక్ష్మి, రామ్ చరణ్, కార్తీక్, శివ ఉన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, అయిత పరంజ్యోతి

**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 09 :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గల శుభమస్తు ఫంక్షన్ హాల్లో జరిగిన జలాల్ పూర్ శంకర్-లక్ష్మి కూతురు నిశ్చితార్థం వేడుకల్లో కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,ఈ కార్యక్రమం లో సిద్ధిరాములు,సంతోష్, పూర్ణచందర్,రఘు పంతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లి జామే మసీదులో ఆధ్యాత్మిక కార్యక్రమం ముఖ్యఅతిథిగా ముఫ్తీ పీ.ఎం ముజమ్మిల్

**సత్తుపల్లి ఫిబ్రవరి 09 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామే మసీదు లో సోమవారం రోజు అనగా 10.02.2025 నాడు సాయంత్రం అసర్ నమాజు తర్వాత పెద్ద ఆధ్యాత్మిక కార్యక్ర



మం జరుగుతుందని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో బెంగుళూరు పట్టణానికి చెందిన ముఫ్తీ పీఎం ముజమ్మిల్ పాల్గొంటారని ఈ కార్యక్రమానికి సత్తుపల్లి పట్టణం మరియు నియోజకవర్గం లోని ముస్లిం సోదర సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శి మరియు కమిటీ నిర్వాహకులు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మహిళల కు ప్రత్యేక పరదా సౌకర్యం మరియు కార్యక్రమం అనంతరం అందరికీ భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.

# టోల్ గేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## బిసిపిఐ రాస్తా రోకో లో ధనుంజయ నాయుడు వ్యాఖ్య

**నేరేడుచర్ల// :** అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్న చిల్లెపల్లి టోల్గేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. వాహనదారుల పట్ల టోల్గేటు యాజమాన్య దోపిడీ విధానాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిల్లేపల్లి ముసిపైన జరిగిన రాస్తారోకోను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత టోల్ గేటు నిర్వహకులు 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను లోకల్ గా పరిగణనలోకి తీసుకొని వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని కానీ ఇప్పుడు టోల్గేట్ వారు లోకల్ వారికి కూడా 110 రూపాయలు టోల్ ఫీజు వసూలు చేస్తున్నారని, అందుకని జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని అన్ని పార్టీల నాయకులను పాత్రికేయులను పిలిపించి వారి సమక్షంలో చర్చలు జరిపి లోకల వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి వాహనదారులకు ఊరట కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలకు అనుకూలంగా టోల్గేట్ యాజమాన్యఓ వారు స్పందించకుంటే సిపిఐ తో పాటు మిగతా ప్రజా సంఘాలను సామాజిక సంఘాలను స్వచ్ఛంద సేవా సంస్థలు కలుపుకొని నిరాహార దీక్షలు చేపడతామని 48 గంటల్లోగా యాజమాన్యం వారు తమ వైఖరి తెలియజెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉద్యమాలు చేయడం సిపిఐ కి కొత్తఏమీకాదని, ప్రజాభిష్టానికి యాజమాన్యం సానుకూ లంగా స్పందించాలని ఆయన హితవుపలికారు కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఎస్.కె మదర్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకుడు పరికె భరత్, తిప్పన రాంరెడ్డి వంగాల రంజిత్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి వంగాల లక్ష్మీ నరసింహారెడ్డి బొమ్మ కంటి సైదులు, నక్క వెంకట్ గూడ వినయ్ పావని పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో పోటెత్తిన భక్తులు

## కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు నాలుగవ ఆదివారం సందర్భంగా ఆలయ పరిసరాలలో బందోబస్తును స్వయంగా పరిశీలించిన ఏసీపీ సతీష్

**జిల్లా కొమరవెల్లి :** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు నాలుగవ ఆదివారం సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సతీష్ పార్కింగ్ ప్రదేశాలను, శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలను, టెంపుల్ ఆవరణను పరిశీలించారు.

అధికారులకు, సిబ్బందికి, కమ్యూనికేషన్స్ సెట్ ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేస్తున్నారు.ఈ సందర్భం గా ఎసిపి సతీష్ మాట్లాడుతూ నాలుగవ ఆదివారం సందర్భంగా పోలీస్ కమిషనర్ బి అనురాధ ఐపిఎస్, ఆదేశానుసారం 210 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, మరియు సీసీ కెమెరాల ద్వారా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ప్రశాంతంగా దర్శించుకుని క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. లేదంటే నేరుగా పోలీస్ స్టేషన్కు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, టాస్క్ ఫోర్స్ సీఐ జానకిరామ్ రెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ రాజుగౌడ్,మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు .

# రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

## భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతులకు అవగాహన రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం

**కొండపాక మండల్ :** గ్రామాల్లోని రైతులతో మమేకమవుతూ, వారి కష్టసుఖాలు పంచుకుంటూ, రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించే దిశలో భాగంగా రైతుల సమస్యలపై సూచనలు చేస్తూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రైతు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు బికేఎస్ నాయకులు తెలిపారు. మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో శనివారం రాత్రి రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండిరైతులకు అందాల్సిన ప్రయోజనాలు రైతు భరోసా కావచ్చు, నాణ్యమైన విద్యుత్తు కావచ్చు, పంటలు అమ్మినప్పుడు ఇచ్చే బోనసులు కావచ్చు సకాలంలో వస్తున్నాయా అంటూ అడిగి



తెలుసుకున్నారు, విద్యుత్ పరమైన సమస్యలు ఉన్నచో వెంటనే మమ్మల్ని సంప్రదించాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు లాంటివి జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒకవేళ ప్రమాదం జరిగితే రైతులకు అందాల్సిన పరిహారం గురించి వివరించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతుల పక్షాన పోరాడేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీ య కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు సుంకరి పరుశరాములు గౌడ్, జిల్లా అధ్యక్షులు కూరెళ్లి జస్వంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పూసాల నగేష్, జిల్లా కార్యదర్శి చేపూరి చంద్రం గౌడ్, మార్కెటింగ్ ప్రముఖ్ దమ్మ తిరుపతిరెడ్డి, జిల్లా రెవెన్యూ ప్రముఖ్ గూడ మహేందర్ రెడ్డి, వెలికట్ట మాజీ సర్పంచ్ గౌడుగుయాదగిరి,రైతులుపెద్ద బాపూరావు, సంజీవ్, రాజు, మల్లేశం, రాజయ్య, ఎల్లయ్య, మహిళా రైతులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొండపాక మండల్ :** దుద్దెడ జడ్పీహెచ్ఎస్ లో 1992-93 వ సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం రోజు వైష్ణవి గార్డెన్ జరుపుకున్నారు "33 సంవత్సరాల మధుర స్మృతుల కోసం మళ్లీ ఒక రోజు " అనే క్యాప్షన్ తో కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఒకరి గురించి ఒకరి అడిగి తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబోధన చేసి మా భవిష్యత్తును బంగారు మయం చేశారంటూ, ఆ రోజుల్లో పాఠశాలలో జరిగిన ప్రతి సందర్భాన్ని నెమరు వేసుకున్నారు. ప్రతి విద్యార్థిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో విద్యనందించిన గురువులు బత్తుల నారాయణ సార్, నాగేశ్వర్ రెడ్డి సార్, జితేందర్ రెడ్డిసర్, అంజయ్య సర్ చంద్రా`రెడ్డి సార్ లను ఘనంగా సత్కరించుకొని వారి సందేశాలువింటూ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి సహకరించిన పూర్వ విద్యార్థులు పబ్బోజు ఈశ్వరయ్య, పెద్ది నరసింహులు, బాపూరావు, రమేష్ చందర్, వడ్లకొండ వెంకటేశం. మదునూరి నారాయణ మూర్తి, రిక్కల అనురాధ,

## మానవులంతా ఒక్కటే,అందరి దేవుడు ఒక్కడే,మానవత్వమే ఇస్లాం యొక్క పరమార్థం: ముస్లిం ల ఆత్మీయ సమ్మేళనం లో అబ్దుల్ రెహ్మాన్, ప్రత్యేక అతిథిగా డాక్టర్ మట్టా





**సత్తుపల్లి ఫిబ్రవరి 09 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ కాలనీ మేరాజ్ మస్జిద్ ఆవరణలో జరిగినటువంటి ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటు వంటి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ మానవులంతా ఒకటేనని అందరి దేవుడు ఒక్కడేనని మానవత్వమే ఇస్లాం మతం యొక్క పరమార్థమని అన్నారు.భగవంతుడుఖరీదైన బట్టలు, అందమైన భవనాలు అధికారం,రంగు, రూపం,డబ్బు, హోదా చూడడని భక్తుని యొక్క హృదయాన్ని మాత్రమే చూస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత మట్టా దయానంద్ విజయకుమార్ ప్రత్యేకతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మట్టా దయానంద మాట్లాడుతూ తల్లిదండ్రులే కంటికి కనపడే ప్రత్యక్ష దైవం అని వారికి సేవ చేయడంలోనే అల్లాయొక్క మెప్పు పొందగలమని ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను దైవంగా భావించి సేవ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లాంమత పెద్దలు, పండితులు, జామే మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుల్ల నరసింహారావు గాదె చెన్నకేశవరావు కమల్ పాషా ఎండిగా ఫర్ నాగోల్ మీరా మీరాజ్ మస్జిద్ కమిటీ సదర్ సలీం సెక్రటరీ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టియు టీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా

**నాగల్ గిద్ద మండల్ ఫిబ్రవరి/9/ :** జడ్ పీహెచ్ ఎస్ నాగల్ గిద్ద ఉన్నత పాఠశాల ఆవరణలో పిఆర్ టి యు టీఎస్ నాగల్ గిద్ద మండల శాఖ ఆధ్వర్యంలో సంఘ వ్యవస్థాపకులు కీ.శే శ్రీ సామల యాదగిరి లి చిత్రపటానికి నివాళులు అర్పించి లినాగల్ గిద్ద మండల శాఖ అధ్యక్షులు శ్రీ శేరికార్ రమేష్ %ూ=ుఖ యూ% పతకావిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమం లో నాగల్ గిద్ద మండల పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు మాట్లాడు తూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలని పెంచడంలో పి ఆర్ టి యు టీఎస్ చేసిన కృషిని వివరించటం జరిగింది ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ సౌకర్యం అప్రెంటిస్ విధానం రద్దు నోషనల్ ఇంక్రిమెంట్లు మహిళా ఉపాధ్యాయులకు 180 రోజుల ప్రసూతి సెలవులు ఇలా ఎన్నో సౌకర్యాలు సాధించిన సంఘం అని తెలియజే సారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి శ్రీనాగ్ నాథ్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ గణపతి రాష్ట్ర ఉపాధ్యాక్షు లు బాబు శెట్టి బస్వారాజ్, జిల్లా సహా అధ్యక్షులు శ్రీశేరి విజయేందర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సూర్యకాంత్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శ్రీ శంకర్ పి ఆర్ టి యు నాయకులు బశెట్టి, ఆనంద్ కుమార్ గురు మూర్తి,రాజు, ప్రశాంత్, ప్రకాష్, కరుణా కర్,శాంసన్, పవన్ రియాజ్ అహ్మద్, పాల్గొన్నారు.

# ఆడపిల్ల అని చెత్త కుండీలో పడేశారు.. ఇప్పుడు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్..

ఆడపిల్ల అని చెత్తబుట్టలో పడేశారు తల్లిదండ్రులు. ఆ క్షణం వాళ్లకు భారం ఆ పసికందు. కానీ అదే పసి ప్రాణం మరో కుటుంబానికి వరంగా మారింది. తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు.. తల్లిదండ్రులు కని చెత్తబుట్టలో పడేస్తే.. ఓ అనాథ శరణాలయం పెంచింది. ఓ ఆస్ట్రేలియన్ కుటుంబం ఆమెను దత్తత తీసుకుంది. అక్కడే పెరిగి పెద్దదై క్రికెట్ లో రాణిస్తూ.. ఏకంగా ఆస్ట్రేలియన్ మహిళా క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా ఎంపికైంది. క్రికెటర్ అవార్డునూ అందుకుంది. ఆమె సక్సెస్ జర్నీ మీకోసం..ఆస్ట్రేలియా మహిళా జట్టు మాజీ కెప్టెన్ లీసా స్తాలేకర్ ను మహారాష్ట్ర పుణెలోని శ్రీవాస్తవ అనాథ శరణాలయం వద్ద ఉన్న చెత్త కుండీలో దొరికింది. అనాథ శరణాలయంలోనే ఆమె పెరిగింది. ఆమెకు శరణాలయం సిబ్బంది లైలా అనే పేరును పెట్టారు. ఆ తర్వాత కొద్ది కాలానికి ఆస్ట్రేలియా నుంచి హరెన్, స్యూ అనే భార్యాభర్తలు పుణెలోని ఈ అనాథ శరణాలయానికి వచ్చారు. వారు ఒక అబ్బాయిని దత్తత తీసుకోవడానికి వచ్చారు. అయితే అక్కడే ఉన్న లైలా.. ఆమె బ్రౌన్ కళ్లు,కల్మశం లేని



ముఖం.. వాళ్లను ఆకర్షించింది. ఆ తర్వాత చట్టపరమైన విధివిధానాలు అన్ని పూర్తిచేసి.. ఆ దంపతులు లైలాను ఆస్ట్రేలియా తీసుకెళ్లారు.ఆస్ట్రేలియా వెళ్లిన తర్వాత లైలా పేరును లీసా అని మార్చారు తల్లిదండ్రులు. ఆ తర్వాత కొన్ని రోజులు ఆ కుటుంబం అమెరికాలో గడిపి.. ఆ తర్వాత ఆస్ట్రేలియాలోని సిడ్నీలో స్థిరపడింది. లీసా తన తండ్రి హరెన్ వద్ద క్రికెట్ నేర్చుకుంది. పార్కులో అబ్బాయిలతోనూ రోజూ క్రికెట్ ఆడుతూ ఉండేది. ఆమెలోని ప్రతిభను గుర్తించిన తండ్రి హరెన్.. లీసాను ప్రోత్సహించాడు. దీంతో లీసా క్రికెట్ పై పూర్తిగా దృష్టి సారించింది. 1997లో లీసా తన మొదటి మ్యాచ్ సౌత్ వేల్స్ 2001 జట్టు తరపున ఆడింది. ఆ తర్వాత 2003లో ఆస్ట్రేలియా తరపున మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడింది. 2005లో మొదటి టీ20 ఆడింది. మొత్తం 8 టెస్టు మ్యాచ్ ల్లో 416 పరుగులు చేసింది. 125 వన్డేలు ఆడి 23 వికెట్లు పడగొట్టింది. 54 టీ20ల్లో 146 వికెట్లు రాబట్టింది. అదే టీ20ల్లో 769 పరుగులు, 60 వికెట్లు తీసి రికార్డు నెలకొల్పింది.1000 పరుగులు చేసిన మొదటి మహిళా క్రికెటర్ గా నిలిచింది లీసా. అంతేకాక 100 వికెట్లు తీసిన తొలి మహిళా బౌలర్ గానూ రికార్డు సృష్టించింది. ఆమె ప్రపంచంలోనే నెం.1 ఆల్ రౌండర్ గా, ఐసీసీ మహిళా క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ గానూ పేరు ప్రఖ్యాతలు సాధించింది.2013లో ఆమె అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికింది. ఐసీసీ ఆమెను హాల్ ఆఫ్ ఫేమ్ తో సత్కరించింది.

# కోహ్లీ వచ్చేశాడు.. మీకుందిరా ఇగ

ఇంగ్లాండ్‌పై భారత జట్టు ఆధిపత్యం కొనసాగుతోంది. టీ20 ఇంటర్నేషనల్స్‌లో దుమ్ము దులిపిన టీమిండియా వన్డేల్లోనూ అదే దూకుడును ప్రదర్శిస్తోంది. ఇంగ్లాండ్‌కు చుక్కలు చూపుతోంది. వరుస విజయాలతో ఆ జట్టును తారెత్తిస్తోంది.

అయిదు మ్యాచ్‌లో టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకున్న టీమిండియా వెనుదిరిగి చూసుకోవాల్సిన పరిస్థితే రాలేదు. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోనూ అదే హవా కొనసాగిస్తోంది. ఇందులో 1-0 ఆధిక్యతను సాధించింది. నాగ్‌పూర్‌లో ఈ నెల 6వ తేదీన జరిగిన వన్డేలో జయకేతనం ఎగురవేసింది భారత్.నేడు రెండో వన్డేలో తలపడబోతోంది. కటక్‌లోని బారాబతి స్టేడియం దీనికి వేదిక. ఈ మధ్యాహ్నం 1:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. ఇందులో కూడా గెలిస్తే ఒక మ్యాచ్ మిగిలివుండగానే ఈ సిరీస్ భారత్ వశమైనట్టవుతుంది. దీనికోసం జట్టు నెట్ ప్రాక్టీస్‌లో చెమటోడుస్తోంది.ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో ఒకట్రెండు మార్పులు చేర్పులు చోటు చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. టీమిండియా బ్యాటింగ్ మెషీన్ విరాట్ కోహ్లీ జట్టుకు అందుబాటులోకి వచ్చాడు. నేటి మ్యాచ్ ఆడబోతోన్నాడు. మోకాలి గాయం వల్ల అతను తొలి వన్డేలో ఆడని విషయం తెలిసిందే.కోహ్లీ జట్టులోకి వస్తే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చోటు చేసుకోవచ్చు. శ్రేయాస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవచ్చు. ఎలాగూ వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ జట్టులో ఉండటం వల్ల అయ్యర్ తప్పుకునే అవకాశాలే అధికంగా ఉన్నాయి. తొలి వన్డేలో అతను అర్ధసెంచరీతో రాణించినప్పటికీ- కోహ్లీ కోసం త్యాగం చేయాల్సి రావొచ్చు. తొలి వన్డేలో 36 బంతుల్లో ఒక సిక్స్, నాలుగు ఫోర్లతో 52 పరుగులు చేశాడు.ఆల్‌రౌండర్ కోటాలో హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా జట్టులో కొనసాగే అవకాశం ఉంది. యశస్వి జైస్వాల్, కెప్టెన్ రోహిత్ శర్మ ఎప్పట్లాగే ఇన్నింగ్ ఆరంభిస్తారు. విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్,



హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజాతో బ్యాటింగ్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది.

రెండో వన్డే ఆడే తుదిజట్టులో- రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తిలకు చోటు దక్కొచ్చు.

# రచిన్ రవీంద్ర తలకు తీవ్ర గాయం పాకిస్తాన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆడటంపై భయం భయం

న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. బంతి తగలడం వల్ల అతని ముఖానికి తీవ్ర గాయమైంది. రక్తమోడుతున్న స్థితిలో అతను గ్రౌండ్ నుంచి బయటికి వెళ్లాల్సొచ్చింది. ఇంకొద్ది రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కాబోతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో అతను ఈ స్థాయిలో గాయపడటం బ్లాక్ క్యాప్స్‌ను ఆందోళనలోకి నెట్టినట్టయింది.ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందు మూడు దేశాల సిరీస్‌కు ఆతిథ్యాన్ని ఇచ్చింది పాకిస్తాన్. న్యూజిలాండ్- పాకిస్తాన్- దక్షిణాఫ్రికా ఇందులో తలపడుతున్నాయి. ఈ సిరీస్‌లో భాగంగా శనివారం రాత్రి లాహోర్ గడాఫి స్టేడియంలో జరిగిన పాకిస్తాన్- న్యూజిలాండ్ మ్యాచ్ ఈ సంఘటన చోటు చేసుకుంది.సికింద్రాబాద్- అరుణాచలం, కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్‌కు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవేతొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. ప్రత్యేకించి గ్లెన్ ఫిలిప్..



మెరుపులు మెరిపించాడు. 74 బంతుల్లోనే ఏడు భారీ సిక్సర్లు, ఆరు ఫోర్లతో 106 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.డారిల్ మిఛెల్- 84 బంతుల్లో 81, కేన్ విలియమ్సన్- 58 పరుగులు చేయడంతో స్కోర్ బోర్డ్ పరుగులు పెట్టింది. 331 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ చతికిలపడింది. 47.5 ఓవర్లల్లో 252 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ ఫకర్ జమాన్ ఒక్కడే రాణించాడు. 69 బంతుల్లో నాలుగు సిక్సర్లు, ఏడు ఫోర్లతో 84 పరుగులు చేశాడు.పాకిస్తాన్ ఇన్నింగ్ 37వ ఓవర్‌లో రచిన్ రవీంద్ర గాయపడ్డాడు. మిఛెల్ బ్రేస్-వెల్ వేసిన బంతిని స్లాగ్ స్వీప్ షాట్ ఆడాడు పాక్ బ్యాటర్ ఖుష్దిల్ షా. గాల్లోకి లేచిన ఆ బంతిని బౌండరీ లైన్ వద్ద అందుకోబోయాడు రచిన్. మిస్ అయ్యాడు. ఆ బంతి నేరుగా వచ్చి అతని నుదుట తాకింది. దీనితో అక్కడికక్కడే కుప్పకూలాడు. నొప్పితో విలవిల్లాడాడు. రక్తమోడుతున్న ముఖంతో టవల్ కప్పుకొని గ్రౌండ్‌ను వీడాడు.

గడాఫీ స్టేడియంలో ఫ్లడ్ లైట్ల వెలుగు తక్కువగా ఉండటం వల్లే బంతి వేగాన్ని రచిన్ రవీంద్ర అంచనా వేయలేకపోయాడనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. కనీస మౌలిక వసతులు సైతం సరిగ్గా లేని పరిస్థితుల్లో ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్తాన్‌లో నిర్వహించడం పట్ల ఆందోళన చెందుతున్నాయి.ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడాల్సిన మ్యాచ్‌లు మినహా మిగిలినవన్నీ కూడా పాకిస్తాన్‌లో షెడ్యూల్ అయిన విషయం తెలిసిందే. కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో జరుగనున్నాయి.

# చాంపియన్స్ ట్రోఫీకి ఏకంగా 8 మంది స్టార్లు దూరం కమిన్స్, ఫెర్గూసన్ సహా

వరల్డ్ కప్ తర్వాత అతిపెద్ద టోర్నమెంట్‌గా చాంపియన్స్ ట్రోఫీని చెప్పాలి. ఎంతో ఘనచరిత్ర కలిగిన ఈ ట్రోఫీకి టైమ్ అయింది. మరో 10 రోజుల్లో చాంపియన్స్ ట్రోఫీ నయా ఎడిషన్ స్టార్ట్ కానుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే ఈ మెగా టోర్నీ కోసం అన్ని జట్లు సన్నద్ధం అవుతున్నాయి. ఎలాగైనా కప్పును ఎగరేసుకుపోవాలని ప్లాన్స్ చేస్తున్నాయి. అందుకు తగ్గ వ్యూహ రచనలు, ప్రాక్టీస్ లాంటి వాటిల్లో బిజీబిజీగా ఉన్నాయి. అయితే ఈ టోర్నీకి ఏకంగా 8 మంది స్టార్లు దూరం కానున్నారు. వాళ్లు ఎవరనేది ఇప్పుడు చూద్దాం..

ప్యాట్ కమిన్స్‌ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ చాంపియన్స్ ట్రోఫీలో ఆడటం కష్టమని ఆ జట్టు కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ అన్నాడు. చీలమండ గాయం మానకపోవడంతో అతడు ఇంకా బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టలేదని తెలిపాడు. టాప్ స్టార్స్‌లో ఒకడు, ఆసీస్ లాంటి బలమైన జట్టు సారథి లేకపోతే టోర్నీలో ఆడియెన్స్ పక్కా ఎంటర్‌టైన్‌మెంట్ మిస్ అవుతారు.

జస్‌ప్రీత్ బుమ్రాటీమిండియా టాప్ గన్ జస్‌ప్రీత్ బుమ్రా వెన్ను నొప్పి కారణంగా ఇంగ్లండ్‌తో సిరీస్‌లో ఆడట్లేదు. అటు ఐసీసీ డెడ్‌లైన్ దగ్గర పడుతోంది. ఇటు బుమ్రా ఫిట్‌నెస్‌పై అప్‌డేట్ లేదు. దీంతో అతడు మెగా టోర్నీకి మిస్ అవడం ఖాయమనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.జోష్ హేజల్‌వుడ్ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హేజల్‌వుడ్ కూడా గాయంతో బాధపడుతున్నాడు. అతడు చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది ఇంకా గ్యారెంటీ లేదు. ఒకవేళ ఇంజ్యురీ నుంచి రికవర్ అయి ప్రాక్టీస్ స్టార్ట్ చేసినా.

## కపిల్‌దేవ్‌లా గిల్.. ఇది చూసి తీరాల్సిన క్యాచ్



టీమిండియా వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ ఎప్పుడూ బ్యాటింగ్‌లోనే అదరగొ డుతు ంటాడు. అలాంటోడు ఇవాళ ఫీల్డింగ్‌లో దుమ్మురేపాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో గ్రౌండ్‌లో చురుగ్గా కదిలాడు గిల్. ఇదే క్రమంలో ప్రత్యర్థి స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను అద్భుతంగా ఒడిసిపట్టుకున్నాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 30వ ఓవర్‌లో యువ పేసర్ హర్షిత్ రాణా వేసిన స్లో బాల్‌ను గట్టిగా కొట్టేందుకు ప్రయత్నించాడు బ్రూక్. సరిగ్గా టైమ్ కాకపోవడంతో బంతి గాల్లోకి లేచింది.మెరుపు వేగంతో పరిగెత్తుతూ..బంతి గాల్లోకి లేవగానే మిడాఫ్‌లో ఉన్న గిల్ పరుగు అందుకున్నాడు. వేగంగా పరిగెత్తుతూ బంతిని సమీపించాడు. బాల్ కింద పడుతుండటంతో అదే వేగంలో డైవ్ చేసి అందుకున్నాడు. కింద పడినా బంతిని మాత్రం అలాగే హెూల్డ్ చేశాడు. ఆఖరి క్షణం వరకు బంతి మీద దృష్టి మరల్చలేదు. అలాగే డైవ్ చేసినప్పుడు తన బాడీని బ్యాలెన్స్ చేశాడు. వెనక్కి పరిగెత్తుతూ అతడు పట్టిన ఈ క్యాచ్‌తో ఒక్కసారిగా 1983 వరల్డ్ కప్‌లో దిగ్గజం కపిల్ దేవ్ అందుకున్న బ్యాక్ రన్నింగ్ క్యాచ్‌ను నెటిజన్స్ గుర్తుచేసుకుంటున్నారు. ఇక, మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇప్పుడు ఆ జట్టు 38 ఓవర్లలో 3 వికెట్లకు 217 పరుగులతో ఉంది బట్లర్ సేన. జో రూట్ (50 నాటౌట్), జోస్ బట్లర్ (33 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఆ టీమ్ జోరు చూస్తుంటే అలవోకగా 300 పరుగుల మార్క్‌ను చేరుకునేలా ఉంది. భారత బౌలర్లు ఏ మేరకు ప్రత్యర్థిని అడ్డుకుంటారో చూడాలి.

## భారత వన్డే జట్టులోకి కొత్త ప్లేయర్.. రోహిత్-గౌతీ గట్టి ప్లానింగ్



ఇంగ్లండ్-భారత్ మధ్య జరుగుతున్న రెండో వన్డేలో మరో కొత్త ఆటగాడు డెబ్యూ ఇచ్చాడు. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 50 ఓవర్ల ఫార్మాట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు టీ20లు ఆడుతూ వచ్చిన ఈ 33 ఏళ్ల మిస్టరీ స్పిన్నర్.. పొట్టి ఫార్మాట్‌లో అదరగొట్టడంతో ఇప్పుడు వన్డేల్లో డెబ్యూ చాన్స్ దక్కించుకున్నాడు. బారాబతి స్టేడియంలో మ్యాచ్ మొదలవడానికి ముందు వరుణ్‌కు టీమిండియా క్యాప్ ఇచ్చి ఆహ్వానించాడు సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా.కోహ్లీ వచ్చేశాడు!రెండో వన్డేలో భారత్ ప్లేయింగ్ ఎలెవన్‌లో 2 కీలక మార్పులు చేసింది. తొలి మ్యాచ్‌లో ఆడిన యశస్వి జైస్వాల్ ప్లేస్‌లో విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్ స్థానంలో వరుణ్ చక్రవర్తి టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేయాలని డిసైడ్ అయింది. ప్రస్తుతం ఆ టీమ్ 13.1 ఓవర్లకు 1 వికెట్ నష్టానికి 89 పరుగులతో ఉంది. బెన్ డకెట్ (57 నాటౌట్), జో రూట్ (2 నాటౌట్) క్రీజులో ఉన్నారు. డేంజరస్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ (26)ను అరంగేట్ర ఆటగాడు వరుణ్ వెనక్కి పంపించాడు. మరో 10 రోజుల్లో చాంపియన్స్ ట్రోఫీ ఉండటం, పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గాయంతో ఆ టోర్నీలో ఆడటం అనుమానంగా మారిన నేపథ్యంలో వరుణ్‌ను దుబాయ్ ఫ్లైట్ ఎక్కించాలని రోహిత్-గంభీర్ భావిస్తున్నారట. ఇందులో భాగంగానే ఈ మ్యాచ్‌లో చక్రవర్తిని ఆడించారని తెలుస్తోంది.

## సీఎస్కే స్టార్‌కు తీవ్ర గాయం.. మ్యాచ్ మధ్యలోనే రక్తం కక్కుకొని

న్యూజిలాండ్ స్టార్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. లాహెూర్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో ఫీల్డింగ్ సమయంలో అతడికి ఇంజ్యూరీ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో బ్రాస్‌వెల్ వేసిన 37వ ఓవర్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. బ్రాస్‌వెల్ వేసిన బంతిని కుష్‌దిల్ షా స్వీప్ కొట్టాడు. అయితే గాల్లోకి లేచిన బంతిని డీప్ మిడ్ వికెట్‌లో ఉన్న రచిన్ క్యాచ్ అందుకోబోయాడు. కానీ లైట్ల వెలుతురులో బంతి వేగం, గమనాన్ని సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. దీంతో బంతి అతడి నుదుటిని నేరుగా తాకింది.



మద్దతుగా ఫ్యాన్స్‌వేగంగా వచ్చిన బంతి నుదుటికి అంతే బలంగా తాకడంతో రక్తమోడుతూ గ్రౌండ్‌ను వీడాడు రచిన్ రవీంద్ర. బంతి తగలగానే నొప్పితో అతడు విలవిల్లాడాడు. మోకాళ్ల మీద అలా కూర్చుండిపోయాడు. దీంతో కివీస్ ఆటగాళ్లు, పాక్ ప్లేయర్లతో పాటు స్టేడియంలోని అభిమానులు ఆందోళనకు గురయ్యారు. అయితే వెంటనే అక్కడికి చేరుకున్న మెడికల్ టీమ్ రచిన్‌ను డ్రెస్సింగ్ రూమ్‌కు తీసుకెళ్లారు. మైదానాన్ని వీడుతున్న కివీస్ స్టార్‌కు ప్రేక్షకులు చప్పట్లతో సపోర్ట్‌గా నిలిచారు. నువ్వో ఫైటర్‌వి అంటూ ప్రశంసించారు. ఈ వీడియో చూసిన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్.. రచిన్ త్వరగా కోలుకో అంటూ ధైర్యం నింపుతున్నారు. వచ్చే ఐపీఎల్‌లో కుమ్మేయాలని.. ఇలాంటి గాయాలు నీ జోరుకు బ్రేకులు వేయలేవని కామెంట్స్ చేస్తున్నారు.పాక్ ఓటమి!ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 330 పరుగుల భారీ స్కోరు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (74 బంతుల్లో 106 నాటౌట్) విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. డారిల్ మిచెల్ (81), కేన్ విలియమ్సన్ (58) కూడా సత్తా చాటారు. ఆ తర్వాత చేజింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టు 47.5 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌట్ అయింది. ఫఖర్ జమాన్ (84), సల్మాన్ అలీ అఘా (40) రాణించినా చేదించాల్సిన స్కోరు ఎక్కువ ఉండటం, మిగతా బ్యాటర్లు ఫెయిల్ అవడంతో పాక్‌కు ఓటమి తప్పలేదు.

## నేడు భారత్ ఇంగ్లండ్ రెండో వన్డే.. ఎవరు గెలిచే చాన్సుంది, ప్రిడిక్షన్ ఎలా ఉందంటే



భారత్ ఇంగ్లండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఈరోజు రెండో మ్యాచ్ కటక్‌లోని బారాబతి స్టేడియంలో మధ్యా హ్నం 1:30 గంటలకు జరగనుంది. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించి, సిరీస్ 1-0తో ఆధిక్యంలో ఉంది. కటక్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే, సిరీస్ కైవసం చేసుకుంటుంది. మరోవైపు ఇంగ్లండ్ జట్టు కూడా ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను కొనసాగించాలని భావిస్తోంది. కాబట్టి ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా కొనసాగనుంది.బారాబతి స్టేడియం పిచ్‌పై ఫాస్ట్ బౌలర్లకు పెద్దగా సహాయం ఉండకపోవచ్చు. ఈ పిచ్ సాధారణంగా నెమ్మదిగా ఉంటుంది. అందువల్ల స్పిన్ బౌలర్లు ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. రెండో ఇన్నింగ్స్‌లో డ్యూ కారణంగా బౌలర్లు పట్టు సాధించడం కష్టతరం అవుతుంది. ఈ కారణంగా టాస్ గెలిచిన జట్టు మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకోవచ్చు.ఇంగ్లండ్ జట్టు ప్రదర్శనఇంగ్లండ్ జట్టు ఇప్పటికే %u%20 సిరీస్‌ను 1-4తో కోల్పోయింది. కానీ ఇప్పుడు వారు సిరీస్ దక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జోస్ బట్లర్ సారథ్యంలోని ఇంగ్లీష్ జట్టు, సిరీస్ తమ చేతుల్లోంచి జారిపోకుండా ఉపయోగించుకోవాలని చూస్తోంది. ఇంగ్లండ్ జట్టులో ఉన్న కీలక ఆటగాళ్లు ఈ మ్యాచ్‌లో మరింత ఫోకస్ చేసే ఆడే అవకాశం ఉంది.హెడ్ టు హెడ్ రికార్డ్‌రెండు జట్ల మధ్య ఇప్పటివరకు 108 మ్యాచ్‌లు జరిగాయి. అందులో భారత్ 59 మ్యాచ్‌లు గెలువగా, ఇంగ్లండ్ 44 మ్యాచ్‌లను గెలిచింది. 2 మ్యాచ్‌లు టైగా ముగిశాయి.

# నా భర్తతో పెళ్లి మాత్రమే జరిగింది.. హీరోయిన్ బోల్డ్ కామెంట్స్

నటి సాక్షి అగర్వాల్ తన వైవాహిక జీవితం గురించి బోల్డ్ కామెంట్స్ చేశారు.తనకు పెళ్లి మాత్రమే అయిందని, హానీమూన్ ఇంకా జరగలేదని ఈ భామ వెల్లడించింది. ఆ వివరాల్లోకి వెళ్తే..మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన , ఆ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు.ఆమె అనేక వాణిజ్య ప్రకటనలతో పాటు ఫోటో షూట్‌లలో కనిపించారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి పలు చిత్రాల్లో నటించారు.2013లో ఆమె తమిళ చిత్రం “రాజా రాణి”లో నటించడం ద్వారా తన సినీ రంగ ప్రవేశం చేసింది. ఆ తరువాత, ఆమె అనేక విజయవంతమైన చిత్రాలలో నటించింది, వాటిలో కొన్ని “కాఫీ”, “విశ్వాసం” , “టెడ్డీ”



సినిమాలు ఉన్నాయి.సాక్షి అగర్వాల్ రెండుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ కూడా అందుకున్నారు.జిగర్తాండ,విశ్వాసం సినిమాలో నటనగానూ సాక్షి అగర్వాల్ అవార్డ్స్ అందుకోవడం జరిగింది.కమల్ హాసన్ హోస్ట్ చేసిన బిగ్ బాస్ సీజన్ 3లో సాక్షి పాల్గొన్నారు. ఈ షో ఆమెకు ఫుల్ పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఇక సాక్షి అగర్వాల్ జనవరి 2, 2025న తన చిరకాల స్నేహితుడు నవనీత్‌ను వివాహం చేసుకున్నారు.వీరి వివాహం గోవాలో జరిగింది.పెళ్లి తర్వాత కూడా సాక్షి అగర్వాల్ సినిమాల్లో నటిస్తున్నారు.సాక్షి అగర్వాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితంపై షాకింగ్ కామెంట్స్ చేశారు.సినిమా షూటింగ్‌ల్లో బిజీగా ఉండటం వల్ల ఇంకా వైవాహిక జీవితం ప్రారంభించలేదని సాక్షి చెప్పుకొచ్చింది.

# అతనితో రెడ్ హ్యాండెట్‌గా దొరికిపోయిన ప్రభాస్ హీరోయిన్



బాలీవుడ్‌లో ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్న హీరోయిన్ల పేర్లలో కృతి సనన్ కూడా ఒకరు. సూపర్ స్టార్ మహేష్ బాబు – సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన వన్ నేనొక్కడినే సినిమాతో కృతి సనన్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని నమోదు చేయలేకపోయింది. ఆ తర్వాత నాగ చైతన్యతో దోచేయ్ సినిమా ఫలితం కూడా కృతి సనన్‌ను నిరాశ పర్చింది.దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్‌కు మకాం మార్చింది. తెలుగులో ఫ్లాప్ హీరోయిన్‌గా ముద్ర తెచ్చుకున్న కృతి సనన్, బాలీవుడ్‌లో మాత్రం బాలీవుడ్ మాత్రం సత్తా చాటారు. బాలీవుడ్‌లో వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమాలో సీతగా కనిపించి అభిమానులను అలరించింది.ఒకనొక సమయంలో ప్రభాస్‌తో రిలేషన్‌లో ఉందంటూ ప్రచారం కూడా జరిగింది.అయితే అమ్మడు లండన్‌కు చెందిన ఓ కోటీశ్వరుడి కొడుకు కబీర్ బహియా అనే వ్యక్తితో కృతి సనన్ డేటింగ్ చేస్తోంది.మనోడితో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతోంది.వీరిద్దరు క్లోజ్‌గా ఉన్న ఫొటోలు కూడా బయటకు రావడంతో వీరిద్దరు ప్రేమలో ఉన్నారని అందరికి అర్థం అయింది. త్వరలోనే కృతి సనన్ కబీర్ బహియాను వివాహం చేసుకోవడానికి కూడా సిద్ధమవుతుంది. ఇటీవల ప్రియుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించింది.ఆ సమయంలో కృతి సనన్ దమ్ము కొడుతున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అమ్మడు సిగరెట్ తాగుతున్న ఫొటోలు బయటకు రావడంతో నెటిజన్లు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తాజాగా మరోసారి కృతి సనన్ తన ప్రవర్తనతో మరోసారి వార్తల్లో నిలిచింది. కృతి సనన్ శుక్రవారం రాత్రి ముంబైలోని ఓ రెస్టారెంట్ బయట కనిపించింది. ఆమె వెంట ప్రియుడు కూడా ఉన్నాడు.కృతి సనన్ నడవడానికి కూడా ఇబ్బంది పడుతూ, పక్కనే ఉన్న అమ్మాయి సహాయం తీసుకుంది. చూస్తుంటే ఆమె డ్రింక్ ఎక్కువగా తీసుకున్నట్టుగా అనిపిస్తుంది. కృతి వీడియో చూసిన నెటిజన్లు ఆమె డ్రింక్ చేసిందని అభిప్రాయపడుతున్నారు. భారత స్త్రీ అయి ఇలాంటి పనులు చేస్తావా అంటూ కొందరు ఆమెపై ఫైర్ అవుతుంటే.. మరికొందరు అది ఆమె పర్సనల్ విషయమని చేస్తున్నారు.

# ఆ స్టార్ హీరో కుటుంబంలో 50 ఏళ్లకు మించి ఎవరూ బ్రతకడం లేదు..ఆ శాపమే కారణమా..?

మురారి సినిమాలో చూపించిన విధంగా ఓ బాలీవుడ్ యాక్టర్ కుటుంబంలో 50 ఏళ్లకు మించి ఎవరూ బ్రతకడం లేదు. ఇలా మూడు తరాలుగా జరుగుతూనే ఉంది.ఆ నటుడు మరెవ్వరో కాదు బాలీవుడ్‌లో ఒకప్పటి స్టార్ హీరో సంజీవ్ కుమార్.బాలీవుడ్ ప్రముఖ నటులలో సంజీవ్ కుమార్ ఒకరు. ఆయన అసలు పేరు హరిహర్ జెఠాలాల్ జరీవాలా. ఆయన 1938 జూలై 9న గుజరాత్‌లోని సూరత్‌లో జన్మించారు.బాలీవుడ్ లో తన విలక్షణ నటనతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న నటుడు సంజీవ్ కుమార్.సంజీవ్ కుమార్ తన విభిన్నమైన పాత్రలకు ప్రసిద్ధి చెందారు.ఆయన రొమాంటిక్ , హాస్య , విలక్షణమైన పాత్రల్లో నటించారాయన.షోలే, ఆంధీ, కోషిష్, దస్తక్, ఖిలాడి, అనామిక, సీతా ఔర్ గీత, త్రిశూల్.ఖిలోనా ,యే నజ్దీకియాన్ వంటి సూపర్ హిట్ సినిమాల్లో సంజీవ్ కుమార్ నటించారు.ఆయనకు ఉత్తమ నటుడిగా రెండు జాతీయ చలనచిత్ర పురస్కారాలు లభించాయి. సంజీవ్ కుమార్ కేవలం నటుడే కాకుండా నిర్మాత కూడా. ఆయన అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు.సంజీవ్ కుమార్ జీవితాంతం పెళ్లి చేసుకోకుండానే మిగిలిపోయారు.

సంజీవ్ కుమార్ హేమా మాలినితో సన్నిహితంగా మెలిగాడు. తర్వాత నటి సులక్షణ పండిట్‌తో



రిలేషన్ మెయిన్‌టైన్ చేశారు.సంజీవ్ కుమార్ పెళ్లికి నిరాకరించడంతో సులక్షణా పండిట్ అవివాహితగానే మిగిలిపోయింది. 1985 నవంబర్ 6న సంజీవ్ కుమార్ గుండెపోటుతో ముంబైలో మరణించారు.ఆయన చనిపోయే నాటికి సంజీవ్ కుమార్ వయసు కేవలం 47 ఏళ్లు మాత్రమే.సంజీవ్ కుమార్‌కి పుట్టుకతోనే గుండె సంబంధమైన లోపం ఉంది. ఇతనికి 1979లో తొలిసారి గుండెపోటు వచ్చింది.ఆ తర్వాత 1985 నవంబర్ 6న గుండెపోటుతో మరణించాడు. విచిత్రం ఏమిటంటే సంజీవ్ కుమార్ కుటుంబంలో 50 ఏళ్లకు మించి ఎవరూ బ్రతకడం లేదు.సంజీవ్ కుమార్‌తో పాటు వాళ్ల తాత, తండ్రి, తమ్ముడు నికుల్‌తో సహా అతడి కుటుంబంలోని పురుషులందరూ 50 ఏళ్లు నిండకముందే చనిపోయారు.దీంతో ఆ కుటుంబానికి ఏదో శాపం ఉందని , ఇలాఅభిప్రాయపడుతున్నారు.

# ఆ హీరో కారణంగా నా కెరీర్ మొత్తం సర్వ నాశనం..

## తెలుగు హీరోయిన్ షాకింగ్ కామెంట్స్

సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు రావడమే పెద్ద టాస్క్. తర్వాత వచ్చిన అవకాశాలను నిలబెట్టుకోవడం పెద్ద టాస్క్. అన్ని ఉన్నా అల్లుడి నోట్ల శని ఉన్నట్టు. సినిమా పూర్తి అయిన తర్వాత వాళ్లు చేసిన సీన్లు ఉంటాయో లేదో తెలియని పరిస్థితి. ప్రస్తుతం సినిమా ఆర్టిస్టుల పరిస్థితి ఇలానే ఉంది. టాలెంట్ ఉంటే సరిపోదు దానికి అదృష్టం కూడా కలిసి రావాలి.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ ఉన్నా చాలామంది నటీనటులకు సరైన అవకాశాలు రావడం లేదు.తాజాగా ఓ హీరోయిన్ ఓ హీరోతో నటించడం వల్ల తన కెరీర్ మొత్తం నాశనం అయిందని వాపోయింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు..మనోచిత్ర. ఈ భామ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.మనోచిత్ర 2010లో నందిగ అనే స్క్రీన్ పేరుతో నటనలోకి అడుగుపెట్టింది. ఆమె తన అందం, ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుకుంది.శ్రీకాంత్ హీరోగా నటించిన మల్లిగాడు మ్యారేజ్ బ్యూరో సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.

తెలుగుతో పాటు, తమిళ,కన్నడ,మలయాళం భాషల్లో సినిమాలు చేసింది.అయితే తాజాగా ఈ భామ తమిళ స్టార్ హీరో అజిత్ సినిమా వల్ల తన కెరీర్ నాశనం అయిందని చెప్పుకొచ్చింది.అజిత్ హీరోగా నటించిన వీరం సినిమా తన కెరీర్‌ను నాశనం చేసిందని ఆరోపించారు. దర్శకుడు శివ తనను మోసం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అజిత్ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని చెప్పి దర్శకుడు



మోసం చేశాడని ఆమె తెలిపారు. వీరం సినిమాలో తమన్నా క్యారెక్టర్ చనిపోతుందని, ఆ తర్వాత సినిమాలో నువ్వే హీరోయిన్ అని చెప్పారని, కానీ అక్కడ అలాంటిది జరగ్గపోవడంతో చాలా నిరాశ చెందానని మనోచిత్ర చెప్పుకొచ్చారు.దర్శకుడు సిరుతై శివ దగ్గర ఈ విషయం చెప్పి ఏడ్చానని, ఏడుస్తున్నప్పుడు కూడా చాలా అందంగా ఉన్నారని చెప్పి తనని ఓదార్చారని, అజిత్ కోసం ఆ సినిమాలో నటించానని, ఆ సినిమా తన సినీ జీవితాన్ని నాశనం చేసిందని ఆమె ఆరోపించారు.సినిమా విడుదలైన తర్వాత తనకు అవకాశాలు రాలేదని మనోచిత్ర తెలిపారు.

# అక్కినేని విధ్వంసం ఇలా ఉంటుందా..!



అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం తండేల్. ఫిబ్రవరి 7న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ అందుకుంటోంది. అంచనాలను మించి విజయవంతంగా బాక్సాఫీస్ వద్ద దూకుడును ప్రదర్శిస్తోంది.ముఖ్యంగా నాగ చైతన్య నటన అదిరిపోయిందని ప్రేక్షకులు చెబుతున్నారు. దేశభక్తి ఎలిమెంట్స్‌తో అందమైన ప్రేమకథను చూపించారని అంటున్నారు. సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారు.సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లేవల్‌కు సుకువెళ్లారు.క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటనకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే.చందు మొండేటి సినిమాను తన దర్శకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. పాటలతో పాటు, నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా ‘తండేల్’ సత్తా చాటుతోంది.’తండేల్’ సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది.41.20 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు మేకర్స్ “బ్లాక్ బస్టర్ లవ్ సునామీ” అంటూ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు.ఆదివారంతో ఈ సినిమా రూ. కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే ఓవర్సీస్‌లో 500%ఖ% డాలర్స్‌కుపైగా వసూలు అయినట్లు మూవీ టీమ్ తెలిపింది. తండేల్ సినిమా రూ.100 కోట్లు సాధిస్తుందని చిత్ర యూనిట్ మొదటి నుంచి కూడా నమ్మకంగా ఉంది. ఇప్పుడు కలెక్షన్లను చూస్తుంటే ఇది సాధ్య అయ్యేలాగే కనిపిస్తోంది.

# రామ్‌చరణ్ వదులుకున్న కల్ట్ క్లాసిక్స్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ దగ్గరకు కథ వెళ్లాలంటే ఎంతోమందిని దాటుకొని వెళ్లాల్సి ఉంటుందని తెలుగు సినీ పరిశ్రమలో చెప్పుకుంటుంటారు. అలా దాటుకొని వెళ్లిన కథ గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో తీర్చిదిద్దిన ఈ చిత్ర రాజం అద్భుతమైన ఫ్లాప్ ను మూటకట్టుకుంది. నిర్మాత దిల్ రాజుకు భారీ నష్టాలను మిగిల్చి రోడ్డున పడేసింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఆదుకోవడంతో దిల్ రాజ ఊపిరి పీల్చుకున్నారు. మెగా అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. మొదటినుంచి ఎవరికీ ఈ సినిమాపై అంచనాల్లేవు. అందుకు తగ్గట్లుగానే చివరకు జరిగింది.ఏమేం సినిమాలు వదులుకున్నారో తెలుసాతన కెరీర్ లో రామ్ చరణ్ కొన్ని కల్ట్ క్లాసిక్స్ ను వదులుకున్నాడు. కథలో మాస్ ఎలిమెంట్స్ లేవనే కారణంతో వీటిని వద్దనుకున్నాడు. అయితే వీటిని చేసుంటే రామ చరణ్ లోని అద్భుతమైన నటన బయటకు రావడానికి అవకాశం ఉండదని, ప్రతిసారీ అటువంటి అవకాశాలు రావనే అభిప్రాయం వ్యక్తమైంది. ఆయన ఎటువంటి క్లాసికల్ సినిమాలను వదులుకున్నారో తెలుసుకుందాం.మణిరత్నం దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్, నిత్యామీనన్ నటించిన ఓకే బంగారం తమిళంలో ఘనవిజయం సాధించడంతోపాటు తెలుగు, మళయాళంలో కూడా మంచి లాభాలను తెచ్చిపెట్టింది. రామ్ చరణ్ తో సినిమా చేయాలని అతనికి మణిరత్నం ముందుగా కథ చెప్పారు. మాస్ ఎలిమెంట్స్ లేవని తిరస్కరించాడు. ఈ సినిమా మంచి క్లాసిక్ గా నిలిచింది. గౌతమ్ వాసుదేవ మీనన్ దర్శకత్వంలో వచ్చిన సూర్య సన్నాఫ్ కృష్ణన్ కూడా వదులుకున్నాడు.

# ఆ ఎమ్మెల్యే కూతురితో యాంకర్ సుమ కొడుకు పెళ్లి..?

యాంకర్ సుమ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగు ఇండస్ట్రీలో సుమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. కేరళ అమ్మాయి అయినప్పటికి, తెలుగు అనర్గళంగా మాట్లాడుతూ స్టార్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. చేసేది ఏ షో అయినా, అక్కడున్నది స్టార్ హీరోనైనా అందరి కళ్లు తనవైపు తిప్పుకునేలా చేయడంలో సుమ సిద్ధహస్తురాలు. ఒకవైపు యాంకరింగ్ చేస్తూనే మరోవైపు సినిమా ఈవెంట్స్‌ను చేస్తూ రెండు చేతులా సంపాదిస్తుంది.ఎన్నో ఏళ్లుగా యాంకర్‌గా తన సత్తాను కొనసాగిస్తుంది. ఇంకా చెప్పాలంటే స్టార్ హీరోలందరికి కూడా బెస్ట్ యాంకర్‌గా సుమ నిలిచిపోయారంటే ...ఆమె క్రేజ్ ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. యంగ్ హీరోలు సైతం సుమను అభిమానిస్తుంటారు. సూపర్



స్టార్ మహేష్ బాబు ఓ సమయంలో మాట్లాడుతూ.. సుమ ఉంటే ఆ ఈవెంట్ సక్సెస్ అయినట్టే అని, నటులను కంఫర్ట్ జోన్‌లో ఉండేలా చూడటంలో ఆమె తర్వాతే ఎవరైనా అని కామెంట్స్ చేశారు.

యాంకర్ సుమ ఎలాంటి పరిస్థితులనైనా ఈజీగా హ్యాండిల్ చేస్తుంది. పంచ్‌లు వేయడమే కాదు, ఎదుటివాళ్లు వేసే పంచ్‌లకు రివర్స్ కౌంటర్ ఇస్తుంటారు. ఇక సుమ భర్త రాజీవ్ ఇండస్ట్రీలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. వీరి కొడుకు రోషన్ కనకాల హీరోగా పరిచయం అయ్యారు.బబుల్‌గమ్ సినిమాతో రోషన్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం తన రెండో సినిమా పనుల్లో రోషన్ బిజీగా ఉన్నారు. ఇదెలా ఉంటే రోషన్ పెళ్లికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861